



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 05, డిసెంబర్ 2023 | 16 పేజీలు




16 లో..

## ఎట్టకేలకు సింగరేణి ఎన్నికలకు మోగిన.. సైరన్

ఈ నెల 27న ఎన్నికలు

**ఆరు సంవత్సరాల తరువాత జరుగుతున్న ఏడవ ఎన్నిక**

**ఓటర్ల సంఖ్య 39,748**


**ప్రచారానికి సై అంటున్న కార్మిక సంఘాల నేతలు**

కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలను ఈ నెల 27వ తేదీన నిర్వహించేందుకు డీవైసీఎల్‌సీ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్ఎల్‌సీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన షెడ్యూల్ విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయినందున డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.



2 లో..

## మిచౌంగ్ తుఫాను దృష్ట్యా.. రెడ్ అలర్ట్



**రాగల రెండు రోజులు భారీ వర్ష సూచన**

**నేడు అన్ని విద్యా సంస్థలకు సెలవు**

**హాస్టల్ విద్యార్థులు బయటకు రాకూడదు**

**సహాయానికి కంట్రోల్ రూం ఏర్పాటు**

**కలెక్టర్ విపి గౌతమ్**



16 లో..

## ఈ ఇళ్లే.. కొంప ముంచాయి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

గ్రామంలో గరిష్ఠంగా రెండు నుంచి మూడు వందలమంది పేదలు కనీస గూడులేకుండా బతుకుతుంటే., అక్కడ డబుల్‌బెడ్ రూం ఇళ్ళంటూ ఓ 20 కట్టి, చేతులు దులిపేసుకున్నారు. లాటరీలోనూ ఆశ్రితపక్షపాతం. మిగిలిన వారంతా ఒకరకంగా నేటికీ తలదాచుకునేందుకు కాసింత చోటులేక అల్లాడుతున్నారు. నానా అగచాట్లు పడి తెచ్చుకున్న బంగారు తెలంగాణాలో ఆ అభాగ్యుల దురదృష్టమిది. అక్కడితో ఆగిందా కట్టిన ఆ కొద్దిపాటి ఇళ్ళు అవినీతి పునాదులతో ఐదేళ్ళ వయసు నిండకముందే శిథిలాలుగా మారాయి.

**బంగారు తెలంగాణాలో రేషన్ కార్డు కరవు**

**సెంట్రల్ లైటింగ్ అస్తవ్యస్తం**

**పంచాయతీ భవన నిర్మాణాల్లో అక్రమాలు**

**ఒకరిద్దరు లీడర్ల దాష్టీకంతో బిఆర్ఎస్ బలి**

**సిద్దిపేట రిఫైనరీ ఓటమికి మరో కారణం**



8వ పేజీలో...

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన గౌరవరం విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన ఏటిడిఓ నర్సింహారావు



9వ పేజీలో...

## తెలంగాణ ప్రజల నిర్ణయాన్ని గౌరవప్రదంగా స్వీకరిస్తున్నాం

-ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ అడుగుజాడల్లో హుందాతనంగా వ్యవహరిస్తాం

-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

## ఖమ్మం టీఎన్జీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత



16వ పేజీలో...

# నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక నమస్కారాలు

**- నాకు ఓట్లు వేసి గెలిపించిన వారికి ఎల్లప్పుడు అండగా ఉంటా**

**కొత్తగూడెం, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**

నన్ను కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిపించి మీకు సేవ చేసే అవకాశం కలినపంచినందుకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నారను. నాపై నమ్మకంతో కొత్తగూడెం అభ్యర్థిగా ప్రకటించినందుకు సీపీఐ పార్టీకి, పొత్తులో భాగంగా నాకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే నాకు మద్దతు తెలిపిన టీజేఎస్ అధినేత కోదండరామ్, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలకు, ప్రజాపంథా పార్టీ తెలుగుదేశం పార్టీ, సీపీఎం ధన్యవాదాలు తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి, మరెంతో మంది నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని నా లెగుపు కోసం కృషి చేశారు. మీ సహకారాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. నెల రోజులపాటుగా గెలుపు కోసం క్షేత్రస్థాయిలో, సోషల్ మీడియాలో అహర్నిశలు కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు, అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు నా పాదాభివందనాలు, నా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల ప్రతీ సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం. కొత్తగూడెం అభివృద్ధి కోసం, నన్ను నమ్మిన ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తానని మాటిస్తున్నాను.



పార్టీ అధిష్టానాలకు కూనంనేని సాంబశివరావు

## మిచౌంగ్ తుఫాను దృష్ట్యా.. రెడ్ అలర్ట్

ఖమ్మం, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను దృష్ట్యా జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించినట్లు కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. రాగల రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో రేపు అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

హాస్టల్ విద్యార్థులు వసతిగృహాన్ని విడిచి బయటకు రావొద్దని సూచించారు. సహాయం కోసం జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం 1077, 9063211298ని సంప్రదించాలని తెలిపారు.

# పేటలో పెద్దిపై వ్యతిరేకత లేదు

**- కేసీఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకతే...**

**- వ్యక్తిగతంగా పెద్దిపై వ్యతిరేకత లేదు..**

**- వివిధ పార్టీల నాయకుల మాట..**

*నల్లబెల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై నియోజకవర్గం ప్రజలు వ్యతిరేకంగా లేమని చెప్పకనే చెబు తున్నారు. పెద్ది ఓటమికి కారణం కేసిఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకత తప్ప వ్యక్తిగతంగా ఎలాంటి వ్యతిరేకతలేదని బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయ కులు కార్యకర్తలు, కమ్యూనిస్టు పార్టీల నాయ కులు, నియోజకవర్గ ప్రజలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యేగా ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎప్పటికి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయడం సంక్షేమ పథకాలు రైతులకు సబ్సిడీ యంత్రాలు, రైతుబీమా వివిధ రకాల పెన్షన్లు అనారోగ్యంతో బాద పడుతున్న వ్యక్తులపై ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు తెప్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాల పతకాలను రాజకీయాలకు తావు లేకుండా ఏ పార్టీ వారైనా సరే అంద జేశారని వివిధ పార్టీల నాయ కులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పనులపై ఏ రాజకీయ నాయ కుడికి లేని విధంగా పరిజ్ఞానం ఆ పనులు ఎలా మనం ఉపయోగించు కోవాలి మన నియోజకవర్గానికి తీసుకు రావాలనే తపన లాంటి మరెన్నో రాజకీయ చతురత గల నాయకుడిగా ఉమ్మడి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యే పెద్దికి పెట్టింది పేరు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక ప్రాంతీయ రాష్ట్ర ఏర్పాటు కోసం వరంగల్ పట్టణం లోని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఇప్పట ివరకు ఎవరు నిర్వహించని అంత పెద్ద సభను నిర్వహించి జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పేరు తేవడంతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ వార్డులో తన స్థానం సంపాదించు కున్నాడు. కేసిఆర్ ప్రభు త్వంలో మంత్రులుగా ఉన్న నియోజకవర్గంలోని సంక్షేమ పథకాలు వివిధ రకాల పథకాలు వివిధ రకాల



పథకాలు అనతి కాలంలోనే నర్సంపేట నియోజక వర్గానికి తీసుకు వచ్చిన ఘనత పెద్దికే దక్కుతుంది. కరోనా కష్ట కాలంలో భారతదేశ మొత్తంలోని ఏ రాష్ట్రంలో కూడా పెద్దిలో ఆలోచించి నూతన ఒరవడితో క్యాంపు ఆలోచన చేసి తన క్యాంపు కార్యాల యం ఎదురుగా ఉన్న ప్రభుత్వ కళాశాలను ఐసోలేషన్ సెంటర్‌గా మార్చి కరోనా బాధితులకు రెండు పూటలా భోజనం ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక వైద్యం ఖరీదైన మందుల పంపిణి అందించి చరిత్రకు నిలువు టద్దంగా నిలిచాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులే కాక వివిధ పార్టీల నాయకులు కార్య కర్తలు, రాజకీయాల కతీతంగా పేర్కొన్నారు. మరికొంత మంది రాజకీయ విశ్లేషకులు మేధావులు సైతం ఇదే మాట పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌పై వ్యతిరేక లాంటి పరిణామాలే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటమికి కారణమని ఆయన ఉమ్మడి జిల్లా ప్రజలు, వివిద పార్టీల నాయకులు విశ్లేషకులు మేధావులు, విద్యావంతులు పేర్కొన్నారు.

# ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు

**వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

**ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు భద్రత నడుమ ఎన్నికల సామాగ్రి**

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

ఎన్నికల సామాగ్రి పటిష్ట భద్రత కల్పించినట్టు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధిలో గల వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన ఈవిఎంలు, వివి ప్యాట్‌లతో పాటు ఎన్నికల సంబంధిత పేపరులు (సామాగ్రి) కౌటింగ్ ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించి, ఎనుమాముల మార్కెట్‌లో గల జిల్లా వేర్ హౌజ్ గోడౌన్ నంబర్ 17లో భద్రత పరిచి, సీల్‌వేసి భద్రత కల్పించడం జరిగిందని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్‌ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓలు అశ్విని తానాజీ వాకడే, షేక్ రిజ్వాన్ బాషా, కృష్ణవేణి, ఏఆర్ఓలు నాగేశ్వరరావు, విశ్వ ప్రసాద్, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంట్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త- సుబేదారి:*



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను భద్రప్చిన స్ట్రాంట్ రూమ్‌లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంట్ రూమ్‌లలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వివిప్యాట్లు, పోస్టల్ బ్యాలెట్, మాక్‌పోల్ సర్టిఫికేట్, పివోడైరి, టెండర్డ్ బ్యాలెట్ పేపర్, నామినేషన్స్ పేవర్స్, స్క్రూటిని పేపర్స్, పోల్డ్ వివిప్యాట్ స్లిప్స్, తదితర ఎన్నికల సామాగ్రిని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చగా పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, రమేష్లను కలెక్టర్ సీల్, భద్రతా గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతీది భద్రంగా భద్రపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు విజయ్‌కుమార్, బావ్‌సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

*భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువును డిసెంబర్ 10 వరకు పెంచటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2023=24 విద్యా సంవత్సరంకు గాను పదో తరగతి, ఇంటర్ కోర్సులలో ప్రవేశాలు పొందటానికి జిల్లాలో అర్హత కలిగిన వారి నుండి ధరఖాస్తులను కోరటం జరిగిందని, పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఈనెల 10న నేషనల్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష

*భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త*



2023=24 విద్యా సంవత్సరంకు గాను నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష ఈనెల 10న నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యా శాఖాధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12.30 వరకు జిల్లా పరిషత్ పాఠశాల కాటారం, భూపాలపల్లి పరీక్షా కేంద్రాలను కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కాటారం పరీక్ష కేంద్రంలో కాటారం, మహాదేవ్‌పూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాలకు చెందిన 148 మంది, భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్లకు చెందిన 233 మంది విద్యా ర్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఇందు కోసం హాల్ టికెట్‌లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షా కేంద్రాల నిర్వ హణకు చీఫ్ సూపరెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లను నియమించినట్లు, అదే విధంగా సంబందిత ప్రధానోపాద్యాయులు తమ పాఠశాలలో హాజరు కాబోతున్న విద్యార్థులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు..

## కొత్తవాడైనా.. సత్తా చాటాడు..!

*పరకాల- ప్రభాతవార్త:*

రాజకీయ దురంటుడు ఓంకార్‌ను ఓడించిన ఖ్యాతి గాంచిన రేవూరి ప్రకాష్‌రెడ్డి నాలుగోసారి పరకాలలో ఎమ్మెల్యేగా గెలుపొందడం వలన హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పరకాల సెగ్మెంట్‌కు కొత్తవాడైన జనం నీరాజనాలను అందుకున్నారు. కేసిఆర్ పాలనలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుకుండా పోయాయి. కేవలం ఆ పథకాలతో పార్టీ అనుయాయులకే పట్టం కట్టారని ఈర్ష కూడా ఆ పార్టీకి శరాఘవతంగా మారింది. దీంతో విరక్తి చెందిన జనం కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడారు. ఇక్కడ కౌన్సిలర్‌లను ఏకగ్రీవం చేసి ముందస్తుగా తప్పిదం చేసిన ఎమ్మెల్యేను జనం ఈసరించుకున్నారు. అన్ని పదవులను తమ ఆధీనంలో ఏకగ్రీవం చేయడం ప్రజల ఓటు హక్కును కాలరాయడం కాదా అని జనం ఆగ్రహించి వ్యతిరేకించారు. ఏనాటికి ఏకగ్రీవ పదవి ఉండకూడదు అన్న ఒక నిశ్చయంతో ఓటర్లు తగిన సమాధానం చెప్పారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## కాంగ్రెస్‌కు ఘన విజయం అందించిన ప్రజలకు

# తెలంగాణా ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ కృతజ్ఞతలు





ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

రాష్ట్రంలో సోమవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఇచ్చి బిఆర్ఎస్‌ను గద్దె దించిన రాష్ట్ర ప్రజలకు తెలంగాణా ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్, బిసి ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ డాక్టర్ కె.వి.కె.కృష్ణారావు అభినందనలు తెలిపారు. మంగళవారం ఇరు సంఘాల నాయకులతో కలిసి ఆయన ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను, మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంక్షేమ పథకాలను తక్షణం అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు . ఉద్యమకారులకు హామీ ఇచ్చిన విధంగా 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు చర్యలు తీసుకోవాలన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా ఉద్యమకారుల కోసం పది వేల కోట్ల రూపాయల మూలధనంతో సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని, ప్రతి ఉద్యమకారుడికి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ అందచేయాలన్నారు. ప్రభుత్వ నామినెటెడ్ పదవుల్లో 25 శాతం ఉద్యమకారులతో భర్తీ చేసి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలన్నారు. ప్రతి ఉద్యమకారుడికి ఉచిత బస్ సౌకర్యం, 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. తాము వీటిని గొంతెమ్మ కోర్కెలుగా భావించడం లేదన్నారు. ఇవి అన్నికూడా ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత కెసిఆర్ ప్రభుత్వ పోకడలనే అనుసరించి ఉద్యమకారులను., ప్రశ్నించే వారిని అణగతొక్కేన ప్రయత్నం చేయడం, పోలీసులతో కేసులు బనాయించి వేదించే ప్రయత్నాలు చేస్తే కెసిఆర్‌కు పట్టిన గతే పడుతుందని గ్రహించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిదానికి రేయిపగలు కష్టపడిన ప్రచారం నిర్వహించిన ఉద్యమకారులకు, బిసి సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పూర్తిగా ఏర్పడిన వెంటనే టైమ్‌బాండ్ పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు ఎంతో ఉపయోగపడే సీతారామ ప్రాజెక్టు పనులను తిరిగి సత్వరం ప్రారంభించేలా జిల్లా నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చల పద్మాచారి, జిల్లా నాయకులు పెళ్లూరి విజయకుమార్, భూక్యా రాంబాబు నాయక్, అమరం శ్రీనివాస్‌నాయక్, నేలవెల్లి వెంకటేశ్వరరావు, బాపాటి హనుమంతరావు, వీరన్న, భూక్యా శ్రీనివాస్‌నాయక్, కామా ప్రభాకర్, బెల్లం కొండ నాగేశ్వరరావు,గడ్డం వెంకట్రామయ్య, సంకా రాంబాబు, లక్ష్మణ్, ప్రణయ్, గోపి,సాయి, తలారి సునిల్, బంటి తదితరులు పాల్గొన్నారు.

# మేధోమధనంలో కామేపల్లి బిఆర్ఎస్ పార్టీ నేతలు

## - అసలెందుకు ఓడిపోయాం- అతి విశ్వాసమే కొంప ముంచిందా ?

కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

రాజకీయ చైతన్యవంతమైన కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు మేధోమధనం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగంలో జిల్లా కేంద్రానికి అతిసమీపంలో ఉన్న మండలాన్ని ఇల్లందు మాజీ ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ హయాంలో పరుగులెత్తించినప్పటికీ ఓటమిపాలు కావటం పట్ల మేధోమధనం నిర్వహిస్తున్నారు. అసలు ఎందుకు ఓడిపోయాం..అతి విశ్వాసమే కొంప ముంచిందా..వంటి అంశాలపై ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు లోతుగా చర్చిస్తున్నారు. పార్టీని ఎవరు ఓడించలేరని, ఇల్లందు నియోజకవర్గంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ బానోత్ హరిప్రియ నేతృత ంలో విజయబావుటా ఎగురవేస్తుందని ధీమాగా ఉండగా ఓటమి పాలు కావటాన్ని ఆ పార్టీశ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజల నాడి తెలుసుకోలేక వారి అతివిశ్వాసం కారణంగానే ఓటమి పాలు అయ్యామని భావిస్తున్నారు. ఓటమికి గల కారణాలను గ్రామాల వారీగా, బూతుల వారీగా సమీక్షిస్తున్నారు. కామేపల్లి మండలం కా ంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కోరం కనకయ్యకు పట్టం కట్టడానికి గల కారణాలను కూడా చర్చిస్తున్నారు. ఎంత అభివృద్ధి చేసినా ప్రజలు ఈ సమరంలో ఆదరించకపోవటానికి గల కారణాలు ఏమిటో సుదీర్ఘంగా చర్చించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేఖతనెలకొనడం, మార్పును కోరుకోవడం వంటి అంశాలపై మేధోమధనం నిర్వహించి ఓటమితో కుంగిపోకుండా మనోధైర్యం కలిగి ఆత్మస్థైర్యంతో ముందుకుసాగి రానున్న ఎన్నికల్లో ఘనవిజయం సాధించి పార్టీకి కానుకగా అందించాలని మేధోమధనం కార్యక్రమంలో వారు నిర్ణయించారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం...

**- రెండుసార్లు అవకాశమిచ్చిన పరకాల ప్రజలకు కృతజ్ఞతలు**

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఓటుతో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల తరుణంలో నా వెంట ఉండి నా విజయాన్ని ఆకాంక్షిస్తూ కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవకు పదవులతో పనిలేదని,



పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఎల్లవేళలా ప్రజా సేవలో కొనసాగుతానని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పరకాల శాసన సభ్యునిగా తనను ప్రజలు ఎంతో ఆధరించారని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ నాయకత్వంలో మంత్రుల సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని అధైర్యపడవద్దని కోరారు. రానున్న రోజుల్లో పరకాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, సీనియర్ నాయకులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రాజేందర్‌రెడ్డి ఆయా మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ భేష్

కారేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన క్రమంలో శాంతి భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖ విజయవంతమైంది మండలంలో పలు గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 61 పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ఒకరోజు ముందే నుంచి పెట్రోలింగ్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలను పోలీసు అధికారులు తన ఆధినంలోకి తెచ్చుకున్నారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల విభాగానికి వచ్చిన సిబ్బంది అధికారులు పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. 61 పోలింగ్ కేంద్రాలలో 13 పోలింగ్ కేంద్రాలు సమస్యత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించివిస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే ఎస్సై రామారావు తన సిబ్బంది, సీతారాములు, బానోత్ శంకర్, వెంకన్న, మల్లేష్, కిరణ్ తరితరులతో 41 గ్రామపంచాయతీలలో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించి. 144 సెక్షన్ అమల్లో ఉందని ఎన్నికలు అయిపోయేంత వరకు రోడ్లపై గుంపులు గుంపులుగా కనిపించకూడదని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు. గతంలో ఎన్నికల సమయంలో కేసులో ఉన్న వారు ప్రస్తుత రాజకీయాలలో తిరుగుతూ సమస్యాత్మకంగా ఉన్నవారు. నేర చరిత్ర కలిగిన వారిని మండలంలో మొత్తం 326 ముందస్తుగానే బైండోవర్ చేశారు. ఇదే క్రమంలో బెల్ట్ షాపులో మద్యం విక్రయించే వారిని ముందస్తుగానే బైండ్ వార్ వచ్చేసి ఎ గ్రామంలో మద్యం విక్రయించకుండా చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలైన నుండి కారేపల్లి క్రాస్ రోడ్లో వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు రోజు విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆధారాలు లేకుండా తీసుకు వెళుతున్న డబ్బులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

గత ఎన్నికల్లో పలు గ్రామాలలో ఘర్షణ చోటు చేసుకుని కేసులు నమోదైన విషయం విధితమే అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీనియర్ ఆఫీసర్ అయిన ఎస్సై, పి. రామారావు తన అనుభవాన్ని ఉపయోగించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ సేవలను ప్రజలు అభినందించారు.

### నడిగూడెం మండలంలో 4017 ఓట్ల మెజార్టీ

నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన నలమాద పద్మావతిరెడ్డికి నడిగూడెం మండలంలో 4017 ఓట్ల మెజార్టీ లభించింది. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పద్మావతిరెడ్డికి 11796 ఓట్లు పోలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌కు 7779 ఓట్లు పోలయ్యాయి. 4017 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్‌కు లభించింది. వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌కే మెజార్టీ రావడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

### భారీ వర్షాలకు ప్రజలు బయటికి రావద్దు

కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

రాగల మూడు రోజుల వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు అందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని కామేపల్లి ఎంపీడీవో కె.విజయభాస్కర్ రెడ్డి సోమవారం ఆదేశించారు. ప్రజలు ఎవరులో తట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండకూడదని తెలియజేస్తూ దేవాలయాల ద్వారా,గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా విస్తృత ప్రచారం చేసి రెండు రోజులు ప్రజలు ఎవరు బయటకు రాకుండా చూడాలని ఆయన కోరారు.

### విద్యుత్ వైర్లు తెగిన, స్తంభాలు విరిగిపడిన సమాచారాన్ని తెలియజేయండి

*కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు*

కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిన, స్తంభాలు విరిగిన వెంటనే సమీప సబ్ స్టేషన్ కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు ప్రజలు తెలియజేయాలని కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు సోమవారం కోరారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని కామేపల్లి సబ్ స్టేషన్ - 9492462242 కు, కొత్తలింగాల- 9491075319, ముచ్చర్ల- 7382633843, పొన్నెకల్లు-8332989180,టోల్ ఫ్రీ-18004250028-1912 ఫోన్‌కు తెలియజేసి సహకరించాలని ఆయన కోరారు.

## 11వ తేదీన జీఎస్పీ ఆధ్వర్యంలోజరిగే దీక్షలను జయప్రదం చేయండి

భద్రాచలంప్రైం, ప్రభాతవార్త: రిలే దీక్షల కరపత్రాలను ఐటీడీఏ ముందు విడుదల చేస్తూ, ఐటీడీఏ ఏపీఒకి మెమోరారం ఇవ్వడం జరిగిందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం కేంద్రంగా సుమారు మూడు దశాబ్దాలకు పైగా జీఎస్పీ ఆధ్వర్యంలో ఆదిమ జాతుల మనుగడ హక్కుల ప్రధాన సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించమని, ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఆదిమ జాతుల విద్యార్థులు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య తునికిచెరువు, రామచంద్రపేట, చెరువుపల్లి, మారాయిగూడెం, ఆర్లగూడెం, లక్ష్మీనగరం వరకు పోయే రూట్‌లో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం మూలంగా ఆటోలతో ఆదివాసీలు ప్రయాణించి ప్రాణాలు సైతం కోల్పోతున్నారని



అన్నారు. ఈ డివిజన్‌లో కొన్ని రాజకీయ పార్టీలు ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం గత 30 ఏళ్లుగా ఇటువంటి పోరాటాలు చేయకపోవడం దురదృష్టకరం అని అన్నారు. భద్రాచలం 3 గ్రామపంచాయతీల ఎన్నికల జీవో 45ను అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలు అమలు చేసి మూడు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. 11వ తేదీన జరిగే దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో పూణేమ్ నాగేశ్వరరావు, ప్రకాష్ ఇర్పా, పాయం సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబలం ముందు బోల్తాపడిన ధనబలం

**- దొంతికి మంత్రి వర్గంలో చోటుకల్పించాలి**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్**

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి ప్రజాబలం ముందు పెద్ది ధనబలం బోల్తాపడిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన దొంతి మాధవరెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా దొంతి గెలుపుకు సమకరించిన నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, యువకులకు, మహిళలకు



కృతజ్ఞతలు తెలిపారు. సొంత మండలంలో దొంతి సుమారు ఐదు వేల మెజార్టీ వచ్చిందన్నారు. గతంలో స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలిచినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే చేరాడన్నారు. ఇలాంటి దొంతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వెన్నంటే ఉంటాడన్నారు. పార్టీ కోసం పనిచేసే దొంతికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలన్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికల గెలుపు స్ఫూర్తితో మండలంలో పార్టీని మరింత భలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎలాంటి ఎన్నికలైనా తాము దైర్యంగా ఎదుర్కొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంటు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, నాయకులు ఆవుల రాములు, అమిరోద్దిన్, పోలెపెల్లి బిక్షపతి, కుండె కుమారస్వామి, తొగరు చెన్నారెడ్డి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విజయం మాదే

**- పెద్దారపు రమేష్**



నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: ఓట్లు సీట్లు అధికారం మా లక్ష్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఆ దిశలోనే పాలక పక్షాలు దోపిడి విధానాలపై ప్రలోభాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, నైతికంగా విజయం సాధించామని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం నర్సంపేట కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ కోసం ఉన్న రాజకీయాల ను వ్యాపారంగా మార్చి కామన్ మాన్ పోటీ చేయాలంటే భయపడే స్థితికి నెట్టి నైతిక విలువ లను మంటకలిపి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. నోట్లు మద్యం ఇతర ప్రలోభాలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని ఈ క్రమంలో నీతి నిజాయితీ విలువలు సిద్దా ంతాలు ప్రజా సమస్యలు మరు గున పడిపోతు న్నాయని దీంతో పేద మహి ళలకు ప్రజలకు మరిన్ని కష్టాలు తెచ్చి పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటాలు ఎర్రజెండా మాత్రమే పరిష్కారం చూపగలదని అందుకోసమే తమ ఆరాటం అని కొత్తగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఆ దిశలో ఇతర వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను ప్రజా సంఘాలను ఐక్యం చేసి ముందుకు సాగుతున్నారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన దొంతి మాధవరెడ్డికి శుభాకాంక్షలు అలాగే తమకు ఓట్లు వేసి ఆదరించిన ప్రజలకు ప్రచారానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మానవ బాలల అక్రమ రవాణాను నిర్మూలించాలి

నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త: మానవ, బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలించాలని ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ ఆటో అడ్డాల, అంగన్వాడీ సెంటర్‌లో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మానవ, బాలల, అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలనపైన కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రయాణికులను ఆటోలలో వారి వారి గృమస్థానాలకు చేర్చే క్రమంలో ఆడపిల్లలు, మహిళలు ఎవరైనా అక్రమ



రవాణాకు గురయ్యే అవకాశం ఉంటే పోలీస్ 100, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమచారం అందించి సహాయం తీసుకొని వారి రక్షణ కొరకు ఆటో డ్రైవర్స్ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మోడెం సురేష్, ఆటో డ్రైవర్స్, అంగన్వాడీ టీచర్ రాపాక మంజుల, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-ఏటీడీవో నర్సింహారావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త: భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఏటీడీవో పూనెం నర్సింహారావు హెచ్చరించారు. దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పైడిగూడెం, లింగాపురం, తోగ్గూడెం, రాజుగుంపు, కొత్తజిన్నెలగూడెం, తదితర గ్రామాల్లో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. రాజుగుంపు గ్రామంలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించిన సమయంలో పాఠశాల హెచ్.ఎం. ముత్తమ్మ, ఉపాధ్యాయుడు భాస్కర్ గైర్హాజరు అయ్యారు. హెచ్.ఎం ముత్తమ్మ హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్ళిపోగా, ఉపాధ్యాయుడు భాస్కర్ ఎటువంటి అనుమతులు కానీ, సెలవు చీటి కానీ లేకుండా గైర్హాజరు అయ్యాడు. దీంతో ఉపాధ్యాయుల గైర్హాజరుపై ఐటిడిఏ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఏటిడీవో విలేకర్లకు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తమ విధులను సక్రమంగానిర్వహించాలని, లేనిచో శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త: భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైనా రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకుందని తద్వారా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉంటుందని, ఆ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతను తీసుకుని కాంగ్రెస్ పార్టీ అమలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చర్యలు చేపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తగిన ప్రాధాన్యత కల్పిస్తారని, కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని ఆయన తెలిపారు.

## వైభవోపేతంగా కృత్తికాదీపోత్సవం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త: భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం స్వామివారికి కన్నుల పండుగగా కృతిక దీపోత్స వం నిర్వహించారు. భక్తులు పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆతర్వాత స్వామివారి దర్శనానికి రామాలయానికి పోటెత్తారు. ఆలయంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామివారి వ్రతాల్లో భారీగా భక్తులు పాల్గొన్నారు. రామాలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేశారు.

## దొంతి గెలుపుపై సంబరాలు

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: దొంతి మాధవరెడ్డి గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావుకి స్వీట్స్ తినిపిస్తున్న పెద్దలు, డాక్టర్ మోహన్‌రావు, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, మైనార్టీ సెల్ కన్వీనర్ డిష్‌బాబు, డివిజన్ అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, మాజీ ఎంపిటిసి ముత్తినేని వెంకన్న, కంచ రవి, స్వామి, కంచర్ల వెంకన్న, నాయకులు జినుకల రాజు, తదితరులు మలాపురం నాయకులు, నర్సంపేట నాయకులు పాల్గొన్నారు.

దొంతి మాధవరెడ్డి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా మాషా అల్లాహ్ నర్సంపేట పట్టణ మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఎస్‌కే.ఖాసీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కౌన్సిలర్ టూ ఎమ్మెల్యే..సామాజిక సేవ నుండి ప్రజాసేవకుడిగా ఎదిగిన బిఎల్ఆర్





-భారీగా అధిక్యతతో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బిఎల్ఆర్

మిర్యాలగూడ, ప్రభాతవార్త : మిర్యాలగూడ పట్టణంలో 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ముందు రోజు రాజకీయంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని అయన అధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపునిచ్చిన సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన బిఎల్ఆర్ అనూహ్యంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివారం ప్రకటించిన ఫలితాలలో భారీ అధిక్యతతో విజయం సాధించారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మజ్జిగపోసి, పెరుగు అన్నం పెట్టి కరోనాకు మందు అందించిన సేవకుడిగా మాత్రమే ప్రజల్లో గుర్తింపు పొందిన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తమ సామాజిక సేవను అవహేళన చేసిన వారికి ప్రస్తుత ఫలితాలు చెంపపెట్టులాంటింది. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనకు నామినేషన్ ముగింపు రోజు పార్టీ బి-ఫామ్ ఇచ్చినప్పటికీ ప్రజల్లోకి దూసుకెళ్లి తక్కువ సమయంలోనే రాజకీయ ఉదండయిన తమ సమీప ప్రత్యర్థి బారాస అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుపై 50,281ఓట్లు భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఫలితాల లెక్కింపుల్లో భాగంగా మొదట చేపట్టిన పోస్టల్



బ్యాలెట్ నుండి ఈవీఎం బ్యాలెట్ మొదటిరౌండ్‌తో ప్రారంభమైన తన ఆదిపత్యం చివరి 19 రౌండ్ల వరకు అజేయంగా కొనసాగింది. మిర్యాలగూడ శాసనసభ గత ఎన్నికల చరిత్రను తిరగరాసి బిఎల్ఆర్ తమ సత్తాను చాటారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం గత 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒక లక్షా 93వేల 140 పోలు కాగా వాటిలో 1,14,462 ఓట్లు రాగా తమ సమీప ప్రత్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు 65,680 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపులో భాగం ప్రతిరౌండ్‌లో బిఎల్ఆర్‌కు పోటీ ఇవ్వలేక భాస్కర్‌రావు చేతులెత్తేశారు. ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి చెన్నయ్య ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా దృవపత్రాన్ని అందజేశారు.

ఘనంగా విజయోత్సవ ర్యాలీలు..బిఎల్ఆర్‌కు అపూర్వస్వాగతం..

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి టోల్‌గేట్ నుండి ప్రారంభన విజయోత్సవ ర్యాలీ బిఎల్ఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లె పల్లెల్లో, మారుమూల గిరిజతండాలతో పాటు పట్టణంలోని వాడవాడల్లో విజయోత్సవ ర్యాలీలు, మార్మోగిపోయాయి. కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజలు కాంగ్రెస్ చేతబూని డిజె సౌండ్‌లతో, ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులుమాదిగ, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, మాజీ ఎంపిపి ఎస్‌కె జిండా, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, జలేందర్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, జక్కుల యల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డిపాజిట్లు కోల్పోయిన సిపిఎం, బిజెపి అభ్యర్థులు

మిర్యాలగూడ, ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన కౌంటింగ్‌లో మిర్యాలగూడ శాసనసభ ఎన్నికల్లో సిపిఎం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన జూలకంటి రంగారెడ్డి, బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సాధినేని శ్రీనివాస్‌రావులు తమ డిపాజిట్లను కోల్పోయారు. సిపిఎం, బిజెపి రెండు పార్టీలు జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందినప్పటికి అ రెండు పార్టీల అభ్యర్థులు సైతం డిపాజిట్లు కోల్పోవడం మిర్యాలగూడ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కేవలం 2,970 లోపు ఓట్లు లభించడంతో బిజెపి శ్రేణులు డీలపడ్డారు. ప్రచారంలో సైతం బిజెపి అభ్యర్థి ఆశించిన తగ్గ విధంగా ప్రచారం చేయలేకపోయారన్న అభిప్రాయం నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న విషయం తెలిసిందే. సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి డిపాజిట్ కోల్పోయినప్పటికీ సిపిఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పాలేరు స్థానం నుండి పోటీ చేసిన తమ్మినేని వీరభద్రం కన్నా ఎక్కువ ఓట్లు రంగారెడ్డి సాధించడం గమనార్హం. మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్, సిపిఎం మధ్య త్రిముఖపోటీగా విస్తృత ప్రచారం మూడు పార్టీలు చేశాయి. 2018 ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి రంగారెడ్డికి సుమారు 11వేలపై ఓట్లు సాధించినప్పటికీ ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చినప్పటికీ గతం కన్నా తక్కువ ఓట్లు 3,189 సాధించి డిపాజిట్ కోల్పోవడంతో అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా బిజెపి అభ్యర్థి 2018లో కర్నాటి ప్రభాకర్ పోటీ చేసినప్పటికీ అతను సాధించిన ఓట్ల కన్నా ప్రస్తుత బిజెపి అభ్యర్థి శ్రీనివాస్‌రావు 2,970 ఓట్లు సాధించారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ బిజెపి, సిపిఎం అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం జరగబోయే స్థానిక సంస్థల్లో ప్రభావం చూపుతుందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

## ఓడినా అందుబాటులోనే ఉంటా: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తానని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల్లో ఓడినా తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యాపేటలో జగదీశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్

ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా ప్రకటించిన ఫలితాల్లో సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేసింది. నాలుగు నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందగా సూర్యాపేటలో మాత్రం బిఆర్ఎస్ గెలుపొందింది. కోదాడలో నలమాద పద్మావతిరెడ్డి(కాంగ్రెస్), హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్), తుంగతుర్తిలో మందుల సామేలు(కాంగ్రెస్), సూర్యాపేటలో గుంతకండ్ల జగదీష్‌రెడ్డి(బిఆర్ఎస్) గెలుపొ ందారు. జగదీశ్వర్‌రెడ్డి సూర్యాపేట నుండి వరుసగా మూడవసారి గెలుపొ ంది హ్యాట్రిక్ సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ అభ్యర్థులకే మెజార్టీ ఓట్లు వచ్చాయి. వివిధ శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్‌కే మొగ్గు చూపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే పోస్టల్ బ్యాలెట్‌లో ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఆ తరువాత ఉదయం 8:30 గంటలకు రౌండ్ల వారీగా లెక్కలు ప్రారంభించారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ

ఎస్పీ రాహెల్‌హెగ్డే

సూర్యాపేటక్రైం, డ ప్రభాతవార్త: ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ఠ ప్రణాళికతో పని చేసి ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకుండా జిల్లాలో ఎన్నికలకు రక్షణ బందోబస్తు కల్పించాం అని, ప్రశాంతంగా నిర్వహించాం అని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌ను ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్‌రావు కలిసి పర్యవేక్షణ చేసారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పోలీస్‌శాఖ సహకరించిన ఓటర్లకు, ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు అందరికి ధన్యవాదాలు తెలుపుతు న్నాను, ఎన్నికల బందోబస్తులో అనునిత్యం శ్రమించి పనిచేసిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందిస్తున్నాను అని అన్నారు. ఎన్నికలు, ఎన్నికల లెక్కింపు అంతా ప్రశాంతంగా జరిగాయి, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆంక్షలు కొన సాగుతాయి నిఘా, పెట్రోలింగ్, తనిఖీలు కొనసాగిస్తాం అని ఎస్పీ అన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



ఆలేరు, , ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పై 49256 అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో కాంగ్రెస్ నాయకులు మట్టిపల్లి సిద్దిరాజు, గ్రామశాఖ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఆధ్వర్యంలో బాణసంచాలు పేల్చి సీట్లు పంపిణీ చేస్తూ ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్ది మల్లయ్య, కుల్ల సిద్దులు, నర్సింహులు, సత్తయ్య, ఖమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి మల్లేష్, వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, శ్రీనివాస్, జహంగీర్‌కుమార్, యువజన నాయకులు పర్శి నరేష్, కుల్ల శేఖర్, వినయ్, గజరాజు, ప్రకాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత సామేలు ప్రజా విజయం

తుంగతుర్తి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అసెంబ్లీ ఎన్నికల్లో 50,482 మెజార్టీతో ఘన విజయం చెందిన సందర్భంగా ఆదివారం మండలంలోని గ్రామాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో బాంబులు పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు మందుల సామేలును గుర్తించి ఏఐసిసి నాయకులు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పనిచేయంతో నేడు 50వేలకు పైచిలుకు మెజార్టీని సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. సామేలు గెలుపులో పాలుపంచుకున్న మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ నియోజకవర్గ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులుఓరుగంటి సత్యనారాయణ, అజయ్‌కుమార్, కొండరాజు, రాంబాబు, పెండెం రామూర్తి, ప్రవీణ్‌రెడ్డి, అన్నారం సర ్పంచ్ అనూక్ వెంకట్‌రెడ్డి, కటక ముప్పలయ్య, కిష్టయ్య, పాల్గొన్నారు.




# పొంగులేటి, కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**చుంచుపల్లి, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శ్రీనన్నపై అసత్య ప్రచారం చేసేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటు



ందని యూత్ కాంగ్రెస్ నాయకులు, శీనన్న అభిమానులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వెళ్లిన వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని, కుటీల రాజకీయ నాయకులు ఈ వ్యవహారం అంతా పొంగులేటి సమక్షంలో జరిగిందని సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు పొంగులేటిపై మచ్చతెచ్చే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని, దీన్ని కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శీనన్న అభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం శ్రీనివాస్, బండ వెంకటేశ్వర్లు, ఎండీ గౌస్, ఆయుబ్‌ఖాన్, వజ్జా భాస్కర్, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు, ధర్మాసూద్, ఉపేందర్ నాయక్, వెంకటరెడ్డి, స్వాతిరెడ్డి, సంపత్, పృధ్వీ, రాము, జీడీ మహేష్, ఆవుల మధు, యాసారపు నరసింహారావు, అరుణరెడ్డిలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నాం

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందిస్తాం**

**- కాంగ్రెస్, సీపీఐను ఆదరించినర జిల్లా ఓటర్లకు ధన్యవాదాలు**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:** కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ, టీజేఎస్ పక్షాల సమిష్టి కృషితోనే జిల్లాలోని ఐదు స్థానాల్లో నాలుగు అసెంబ్లీ స్థానాలు కైవసం



చేసుకున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. సోమ వారం సీపీఐ జిల్లా కార్యాలయం శేష గిరిభవన్‌లో ఆయన మాటా ్లడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక పాలనతో విసిగి పోయిన ప్రజలు కాంగ్రెస్, సీపీఐ ప్రతిపక్షాలను ఆదరించారని, వారి ఆకాంక్షలను అనుగుణంగా సేవలందిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, ఇతర మేనిఫెస్టో హామీలు అర్హులైన పేదలకు అందేలా చొరవ తీసుకుంటామని అ న్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతి రేకంగా పాలనా సాగించే వారిని తిరస్కరిస్తారని, ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు సీపీఐ అందించిన సేవలకు ఫలితం లభించిందని, రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల గెలుపునకు సహకరించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలకు, మిత్రపక్షాలను ఆదరించిన ప్రజలకు సాబీర్‌పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## భీమ్లా మరణం బాధాకరం

**జూలూరుపాడు, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



సీపీఐ గుండెపుడి సీనియర్ నాయకుడు బానోత్ భీమ్లా (60) సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, హలావత్ భద్రు, వలమల్ల సామేలు, భోగిని వెంకటేశ్వర్లు, తూము కోటయ్యలు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీలో ఐఎన్‌టీయూసీ నాయకుల సమావేశం



**కొత్తగూడెం, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లతో గెలిచిన సందర్భంగా జేవీఆర్‌వోసీలో కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే యూనియన్ ఎన్నికల్లో సెంట్రల్ కమిటీ నిర్ణయం ప్రకారం ఐఎన్‌టీయూసీ యూనియన్ ఏ యూనియన్‌తోనైనా పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే గడియారం గుర్తుతో పోటీ చేస్తుందని అన్నారు. కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ మాట్లాడుతూ... కోల్‌బెల్టు ప్రాంతంలోని 11 ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ ఎన్నికల్లో కూడా గడియారం గుర్తుపై ఓటు వేసి ఐఎన్‌టీయూసీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో త్యాగరాజు, రామారావు, రావే నాగేశ్వరరావు, సమ్మయ్య, సురేష్, బాలకృష్ణ, అనీల్, కార్మికులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటా: కొత్వాల

**పాల్వంచ, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా మని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలను కొత్వాల కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం అనాననరు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, బానోత్ అనీత, కొండం వెంకన్న, నందా నాయక్, బాలినేని నాగేశ్వరరావు, జోషి, వీసంశెట్టి శ్రీని వాసరావు, గంధం నరసింహారావు, కందుకూరి రాము, పులి సత్య నారాయణ, అజ్మీరా రమేష్, మంగయ్య, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, అంబేద్కర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు**

**పాల్వంచ, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పాటు కొత్తగూడెంలో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు భారీ మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, మిత్రపక్షాల కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యుడిగా సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి, మండల కమిటీ అధ్యక్ష/డు కొండం వెంకన్న, సీనియర్ కార్యకర్తలందరి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా సేఓమయ్య, తాళ్లూరి సత్యనారాయణ, బత్తులి వెంకటేశ్వరరావు, ఇమ్మానుయేల్, రాంబాబు, సూర్య కిరణ్, కొండలరావు, శాంతివర్ధన్, రాంబాబు, కొమర్రాజు విజయ్, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీల్లో కిన్నెరసాని విద్యార్థికి బంగారుపతకం

**పాల్వంచ రూరల్, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:** కిన్నెరసాని క్రీడా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి హర్ష కమల్ ఈ నెల 2వ తేదీన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన ఎస్జీఎఫ్ఐ అండర్ 17 ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాయి. జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గతంలో కూడా ఏపీలోని విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో కూడా హర్ష కమల్ పాల్గొన్నారు. ఈ నెల 17,18,19 తేదీల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో గుజరాత్ రాష్ట్రం నోయిడాకు బయల్దేరి వెళ్లనున్నాడు. ఈ మేరకు హెచ్ఎం చందు, ఉపాధ్యాయులు అభినందించారు.



## నాకు ఓట్లు వేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు: జలగం

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో నా గెలుపుకోసం ముందుకు వచ్చి పనిచేసిన ప్రతీ ఒక్క కార్యకర్తకు, నాకు ఓట్లు వేసిన 53,798 మంది కి జలగం వెంకటరావు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, నా కార్యకర్తలకు రానున్న రోజుల్లో కూడా అండగా ఉంటానని అన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేసిన కొత్వాల

**పాల్వంచ, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసేఎంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సమాయత్తం చేస్తున్న సందర్భంగా నియోజకవర్గం నుంచి కూనంనేని విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి ముతనతయ్య, బానోత్ అనీత, కొండం వెంకన్న, నందా నాయక్, బాలినేని నాగేశ్వరరావు, బాదార్లజోషి, వీసంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గాలిదుమారానికి కుప్పకూలిన రేకుల ఇల్లు

**చంద్రుగొండ, డిసెంబర్ 4 – ప్రభాతవార్త:**



చంద్రుగొండ మండలంలోని బాలికుంట గ్రామంలో గోగుల తిరుమలరావుకు చెందిన రేకుల ఇల్లు సోమవారం వీచిన ఈదురు గాలులు, గాలి దుమారానికి కుప్పకూలిపోయింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లు అయిందని వాపోయారు. వస్తువులు అన్ని పాడైపోయాయి. సుమారు రూ.1.50 లక్షల నష్టం జరిగిందని బాధితులు తెలుపుతున్నారు.

# మార్పును స్వాగతిస్తున్నాం..

**ఇకనైనా వర్శిటీల ప్రక్షాళన కానుందా..?**



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పట్టించుకోకుండా పది సంవత్సరలు పూర్తిగా ఉన్నత విద్యను నాశనం చేసి పేద, బడుగు బలహీన విద్యార్థులకు ఉన్నత విద్యను దూరంచేసి కొనసాగించిన పాలనకు విసుగెత్తిన మేధావులు వెల్లడించిన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కేయూ అకుట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ. టి. శ్రీనివాస్, డా.మామిడాల ఇస్తారి, జాయింట్ సెక్రటరీ కె.కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు యూనివర్శిటీలలో ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందుతుంటే యూని ఎవర్శిటీలోని కొన్ని విభాగాలు ఖాళీ అయినా మరొక వైపు యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీచేయకపోవడం దారు ణం అన్నారు. అన్ని యూనివర్శిటీలలో నియ ఎమించిన వైస్‌ఛాన్సలర్‌ల అక్రమ నియామకాల పైన హైకోర్టులో కేసులు నడుస్తుంటే రెండేళ్లయినా ఇప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోవడంతో వర్శిటీల్లో అనేక రకాల అక్రమ నియామకాలకు అధికారులు పాల్పడుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో ఇటువంటి రాజకీయ నాయకుల పనితీరుకు అసహనంగా మేధావులు మార్పును కోరుకోవడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ డైరెక్టర్



జఫర్‌గడ్, డిసెంబరు 4 ప్రభాతవార్త : మండలంలోని తిమ్మాపురం గ్రామం కాలనీలో పులి సురేందర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించగా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పులియాకనాదం, పులి రాజయ్య, పులి మహేందర్, సమ్మయ్య, రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాలకుర్తి అభివృద్ధి చేసిన ఘనత దయాకర్ రావుకే దక్కుతుంది

**-ప్రజా తీర్పును గౌరవిస్తాం**
**-నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది**
**-జెడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్**

తొర్రూరు,డిసెంబర్ 04,ప్రభాతవార్త,పాలకుర్తి నియోజకవ్గంలో 450 కోట్లతో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందని తొర్రూరు జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు.సోమవారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించింది ప్రజా తీర్పును గౌరవిస్తున్నం,రాజకీయాలలో గెలుపోటములు సహజం,అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు,అధైర్యపడొద్దు పార్టీ నాయకులను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము,పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కష్ట సుఖాలలో అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,నాయకులు లింగాల వెంకట్,నారాయణ గౌడ్,కర్నే నాగరాజు,బిందు శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం



తొర్రూరు,డిసెంబర్ 04,ప్రభాతవార్త పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓటమితో అరాచక పాలన, నిరంకుశ, నియంత్రృత్వ పాలన అంతం అయిందని,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,లేగా రాంమోహన్ రెడ్డి అన్నారు.సోమవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర యలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించారని, ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూసినా,డబ్బు,మద్యం ఎరజూపినా కూడా పాలకుర్తి ప్రజలు చాలా చైతన్యవంతులని ఎర్రబెల్లికి సరైన గుణపాఠం చెప్పి పాలకుర్తి నుండి తరిమి కొట్టారని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి తన అనుయాయులకు,సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన దయాకర్‌రావుకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు.రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలన అంతం అయిందని,తెలంగాణ ప్రజలకు కేసిఆర్ నియంత్రృత్వ పాలన నుంచి విముక్తి లభించింది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ఓట్లు దండుకున్నదని, డబ్బు, మద్యం విపరీతంగా పంపిణీ చేసే ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసింది అని తెలిపారు. బీజేపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి,బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ప్రజల కోసం పనిచేస్తాం అని తెలిపారు.దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ నాలుగు రాష్ట్రల్లో విజయదుందుబి మోగించింది అని,ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని,మోడీ గారి నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,జిల్లా నాయకులు 15 వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,జిల్లా ఉపాధ్యాక్షులు రంగు రాములు,దుబ్బ రాజశేఖర్,జిల్లా కార్యదర్శులు సాయిని ఝాన్సీ,సోమన్న, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, చింతా స్రృజన్,కమ్మగాని శ్రీకాంత్, రాజేష్, ఉపేందర్, యాకయ్య, పులేందర్, విజయ్ కుమార్,నవీన్, సంతోష్,శివ, రాజేందర్, రవి,సందీప్, శివసాయి, నరసింహ చారి పాల్గొన్నారు.

# పాలకుర్తి అభివృద్ధి చేసిన ఘనత దయాకర్‌దే

**జెడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్**



తొర్రూరు,డిసెంబర్ 04,ప్రభాతవార్త,పాలకుర్తి నియోజకవ్గంలో 450 కోట్లతో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందని తొర్రూరు జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించింది ప్రజా తీర్పును గౌరవిస్తున్నం,రాజకీయాలలో గెలుపోటములు సహజం,అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు,అధైర్యపడొద్దు పార్టీ నాయకులను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము,పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కష్ట సుఖాలలో అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,నాయకులు లింగాల వెంకట్,నారాయణ గౌడ్,కర్నే నాగరాజు,బిందు శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు సంగాల సుమలతకు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త : కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు సంగాల సుమలతకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సంగాల సుమలత "పెర్ఫార్మన్స్ అప్రైసల్ ఇన్ కోల్ ఇండస్ట్రీ - ఎ స్టడీ " అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.సాయిలు పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ సంగాల సుమలతను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# అంబేద్కర్ ప్రజాభవన్ పేరును స్వాగతిస్తున్న కేయూ అధ్యాపకులు



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రగతి భవన్‌పేరును మారుస్తూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ప్రజాభవన్ అనే పేరు సూచించిన రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం అని కేయూ అధ్యాపకులు ఆచార్య నరసింహారెడ్డి ఆచార్య సమ్మయ్య, ఆచార్య రాజ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉత్పత్తి కులాల విద్యార్థుల బలిదానాలపై నిర్మించబడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ దేశాలు గర్వించదగ్గ స్థాయికి తీసుకెళ్లాలని వారు కోరారు. విద్య, వైద్యం ఉపాధి అందించడంతోపాటు నూతన పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



చిల్పూర్, డిసెంబరు 4 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం రాజవరం గ్రామవాసి, జనగామ జిల్లా జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలిసిన వెంటనే నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి లు సంపత్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిఫ్ ప్రవేశపరీక్షకు ఉచిత స్టడిమెటీరియల్

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త ఎన్‌ఎమ్ఎమ్ఎస్ సెంట్రల్ స్కాలర్‌షిఫ్ ప్రవేశపరీక్షకు ధరఖాస్తు చేసుకున్న 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎఫ్ఎచ్‌సి ఆధ్వర్యంలో మండలంలోని ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత స్టడిమెటీరియల్ అందచేసినట్లు ప్రముఖ సామాజికవేత్త,సైకాలజిస్టు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్ఎఫ్ఎచ్‌సి పౌండేషన్ తరుపున స్కూల్ విద్యార్థులకు అన్లైన్ తరగతులు, ఐఐటి,ఎన్ఐటి చదివిన విద్యార్థులతో ఉచితంగా అన్లైన్ తరగతులు ,గైడెన్సు అందచేయనున్నందున ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్ దిశగా పయణించాలని సూచించారు.బిక్షపతి, జుబేర్ అలీ బేగ్, నర్సయ్య, జయప్రకాష్, మొహన్‌బాబు, స్రవంతి,కిషన్, మహేశ్వరీ, అనిత, వెంకటేశ్వర్లు, శ్రావణ్‌కుమార్, శంకర్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూత సామాజిక బాధ్యత

**-మణుగూరు ఏరియా జీఎం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :** దివ్యాంగులకు చేయూత మన సామాజిక బాధ్యత అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ఆవరణలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగవైకల్యంతో పుట్టిన దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో పలు రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలువాలన్నారు. మణుగూరు ఏరియాలో శ్రీ సత్యసాయి దివ్యాంగుల పాఠశాలకు సింగరేణి యాజమాన్యం అన్ని రకాలుగా సహకరిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తూ వారిని అన్ని రకాల ప్రోత్సాహం అందించేందుకు సాంస్కృతిక క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, మాదార్ సాహెబ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, సేవా సెక్రటరీ షాకీరా బేగం తదితరులు పాల్గొన్నారు.



# తండ్రికి తగ్గ తనయులు

**-మాగంటి సూర్యం కుమారుల సేవానిరతి**

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత మాగంటి సూర్యం కుమారులు అయిన మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబు తమ సేవానిరతిని చాటుకున్నారు. తమ తండ్రి మాగంటి సూర్యం జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా దేవాలయంకు అధ్యక్షులుగా పనిచేయగా తమ తండ్రి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ దేవాలయ కమిటీలో ప్రధాన సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. సాయి భక్తులకు సేవ చేస్తుంటారు. ఈ తరుణంలో సోమవారం సాయిబాబా దేవాలయంకు వెళ్ళిన మాగంటి సూర్యం కుమారుల చలికాలం చలికి వణుకుతున్న యాచకులను చూసి చలించిపోయారు. వెంటనే అక్కడ ఉన్న యాచకులకు, వృద్ధులకు భోజనంతో పాటు దుప్పట్లను వితరణగా అందజేశారు. అది చూసిన స్థానికులు తమ తండ్రి మాగంటి సూర్యం కూడా ఇలానే సేవా కార్యక్రమాలు చేస్తుండేవారని, యాచకులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి తండ్రికి తగ్గ తనయులు అనిపించుకున్నారని కితాబు నిచ్చారు.

# న్యాయం వైపే ప్రజలు



**-అరాచకాలకు చరమగీతం**

**-మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :** న్యాయం వైపే ప్రజలు ఉన్నారని పినపాక నియోజకవర్గ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును భారీ మెజార్టీతో గెలిపించారని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, వైఎస్ ఎంపీపీ కేవీ రావు, మండల నాయకులు పుచ్చకాయల శంకర్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు శాసన సభ్యులతోపాటు మండల నాయకత్వం అందుబాటులో ఉంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. ప్రత్యేకంగా మండల ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, సీపీఐ, టీడీపీ, టీజేఎస్, వైఎయస్సార్ టీపీ పార్టీల నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు, వ్యాపారులకు, అభిమానులకు, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పోలమూరి రాజు, ఆవుల సర్వేశ్వర్‌రావు, శివసైదులు, బానోతు లక్ష్మణ్, వెంకటరత్నం, వెంకట్రావ్‌గౌడ్, కనకయ్య, కూరపాటి సౌజన్య, రాంరెడ్డి, బల్లెం సురేష్, మాదాటి రాజేష్, రవి, రాజు, కృష్ణ, నూరుద్దీన్, ఆదిలక్ష్మి, మానస, ఉపేందర్ పాల్గొన్నారు.

# తాతామధుకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్



**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా వచ్చి భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు విజయానికి కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌ని సోమవారం డాక్టర్ తెల్లం వెంకట్రావు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన గౌరవరం విద్యార్థులు

**-విద్యార్థులను అభినందించిన ఏటిడివో నర్సింహారావు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని గైరవరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కుంజా సమ్మక్క ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో (ఎస్‌జీఎఫ్) ఆటల పోటీల్లో పరుగు పందెంలోని 1500,3వేల మీటర్ల పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సంపాదించుకుంది. ఆమెను బుధవారం వరంగల్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేశారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బుద్దుల అనూష, మడకం జేష్ణవి 400, 800ల మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఐటిడిఏ ఏటీడీవో నర్సింహారావు సోమవారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభను చాటి గౌరవరం ఆశ్రమ పాఠశాల పేరును నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుజాత, పీఈడీ వెంకట్, పలువురు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఘంటసాల 101వ జయంతి సందర్భంగా సర్వ నీరాజనం

**-తనువిందు చేసిన గానామృతం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**





భద్రాద్రి స్వర సంగమం ఆధ్వర్యంలో భద్రాచలం పెన్షనర్స్ భవనంలో సోమవారం ఘంటసాల 101వ జయంతి సందర్భంగా భద్రాద్రి స్వర సంగమం కార్యక్రమం కన్వీనర్, గాయకుడు తిరుపతి వెంకటాచలం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిద్ధులు, గోళ్ళ భూపతిరావు, డాక్టర్ విజయ రావు, తెలంగాణా సాహితీ గౌరవ అధ్యక్షుడు మాల్యశ్రీ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు భూషణరావు, తాతోలు దుర్గా చారి, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాహితీ వారు హాజరై, మధుర గాయకులు ఘంటసాల వారి జీవిత చరిత్రలో జరిగిన కొన్ని ముఖ్యమైన సంఘటనలను గుర్తు చేస్తూ, తమ సందేశాలను అందించారు. ఆ మహనీయుని జయంతిని, ప్రతి సంవత్సరం జరుపుతున్న భద్రాద్రి స్వర సంగమం, సంగీత సంస్థను కొనియాడారు. ముందుగా భద్రాద్రి స్వర సంగమం ఆధ్వర్యంలో ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిం, కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఘంటసాల గానం చేసిన పాటలను, వారి గొప్పతనాన్ని వక్తలు కొనియాడారు. తర్వాత స్థానిక గాయనీ గాయకులు, చలం, డాక్టర్ విజయారావు, సంగీతం టీచర్ వాణి రామ్, లక్ష్మి కాంతం, శ్రీనివాస్, నాగ చంద్రం, జీ.రమేష్, కాపుల శేఖర్, పూసం రవి కుమారి, తాతోలు దుర్గాచారి, లిబ్సికా దంపతులు, అశోక్ తదితరులు అద్భుతంగా ఆలపించిన ఘంటసాల సినీ, ప్రైవేట్, గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రఫీ, ఆరిటీసీ రామారాజు, విజయలక్ష్మి టీచర్, విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. చివరగా టీ.వీ.చలం వందన సమర్పణ చేశారు.

# తెలంగాణ ప్రజల నిర్ణయాన్ని గౌరవప్రదంగా స్వీకరిస్తున్నాం

-ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ అడుగుజాడల్లో హుందాతనంగా వ్యవహరిస్తాం

-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు అని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషిచేసిన అధికారులకు ప్రత్యేక అభినందనలు అని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన ఆ పార్టీ అభ్యర్థులకు, తన తరపున పార్టీ నాయకత్వం తరపున శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అభివృద్ధి, సంక్షేమాన్ని అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని సూచించారు. దేశానికి ఆదర్శంగా నిలిచే సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేశారని, తెలంగాణను తెచ్చిన ఘనతను, దేశానికి ఆదర్శంగా నిలిపిన పాలనను కొనసాగించిన కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరుపలేరని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు భద్రాచలం ఇన్చార్జిగా వ్యవహరించిన తనకు భద్రాచలం అభ్యర్థి విజయానికి సహకరించిన భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపును పార్టీ అధినేత కేసీఆర్‌కి అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసికి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన నాయకులు కృష్ణ చైతన్య, ఎన్నికల సమన్వయకర్తలు ఆర్‌జేసీ కృష్ణ, ఉప్పల వెంకటరమణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






# ఖమ్మం టీఎన్జీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మంలోని టీఎన్జీవో యూనియన్ కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. యూనియన్ రెండు వర్గాలుగా చీలిపోయి టీఎన్జీవో ఉద్యోగులు ఒకరినొకరు కుర్చీలతో కొట్టుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పువ్వాడ అజయ్ అధికారంలో ఉన్నప్పుడు టీఎన్జీవో కార్యాలయాన్ని బీఆర్ఎస్ కార్యాలయంగా మార్చాడని ప్రస్తుత టీఎన్జీవో అధ్యక్షుడు అబ్జల్ హసన్‌పై మాజీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు వర్గం ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది.



# దేవస్థానానికి వెండి కోదండ సీతారాముల ప్రతిమ వితరణ

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంకు ఓ భక్తుడు స్వామివారి వెండి ప్రతిమలను సమర్పించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన శ్రీ రాఘవేంద్ర జ్యూవెలరీ యజమానీ ప్రనవ్ రామ్, గిరిజ దంపతులు 1 కేజీ బరువు ఉన్న వెండి కోదండ సీతారాముల ప్రతిమను దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్ సాయిబాబా, ఆలయ అర్చకులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మిన్నంటిన కాంగ్రెస్ నాయకుల సంబురాలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

అటు రాష్ట్రంలోనూ ఇటు జిల్లాలోనూ, ఖమ్మంలోనూ తుమ్మల నాగేశ్వరరావు భారీ మోరిటీతో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు మంచి జోష్ మీద ఉన్నారు. నగరంలో పలు చోట్ల కాంగ్రెస్ విజయోత్స వాలు జరుపుకుంది. ఖమ్మం నగరం గాంధీ చౌక్ 36వ డివిజన్‌లో భారీ మెజారిటీ సాధించడంతో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. కాంగ్రెస్ శ్రేణులు ఉత్సా హంగా ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచు కోటని మరోసారి రుజువైందని ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. విజయోత్స వానికి నాయకత్వం వహించిన ఆయన కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా ప్రజలు ఇచ్చిన చైతన్యవంతమైన తీర్పుదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరుస్తుందని అన్నారు. ప్రజలంతా సమస్యలతో బాధపడుతున్నారని, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తాయని తిలక్ భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్య నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్పకుంట్ల గోపాల్, తల్లాడ రమేష్, గెల్ల కృష్ణవేణి, మాడిశెట్టి మదన్, తూములూరి, పెనుగొండ శీను, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఉదయ్, మహేష్, మురళి, వంశి, బాలాజీ, శివ, మౌనిక, అఖిల్, మహేష్ రెడ్డి, సరిత, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సాకేతపురిలో మహా పడిపూజ

సారపాక, ప్రభాతవార్త:



సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం, సారపాకలో సాకేతపురి అయ్యప్పల పంచమ 5వ మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రథమంగా గోపూజ, ధ్వజారోహన, గణపతి పూజ, కలశపూజ, అయ్యప్ప స్వామికి నెయ్యిభిషేకం, పంచామృతాలతో అభిషేకం, వివిధ పుష్పాలతో అర్చన, పూజ్యశ్రీ రాజు దేశ్పాండే అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని శ్రీ సర్వదేవభట్ల జితేంద్ర శర్మ గురు స్వామి అయ్యగారు నిర్వహించారు. అనంతరం శివన్ గురు అయ్యప్ప భజన్స్ వారిచే భక్తి గీతాలతో ఆట, పాట నృత్యంతో ప్రతి ఒక్క స్వామి భక్తి పరవశులైనారు. అనంతరం స్వాములకు, భక్తులకు 400 మందికి అల్పాహారము వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుత్తా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు కొప్పు రావూరి భాస్కర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాచినేని రాంబాబు, ఎం.వి సుబ్రహ్మణ్యం, సాకేతపురి ఆంజనేయస్వామి సేవా సమితి, ధర్మ జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.




## వసతి గృహంలో వైద్య శిబిరం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :**
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో గల ఎంజేపీటీబీసీ వసతి గృహం నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, వైద్య సిబ్బంది రాంప్రసాద్, భవాణీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసిన పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :**
పినపాక అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో సోమవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పాయంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుంది

**- మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంను ప్రజలు బారీ మెజార్టీతో గెలిపించడంతో ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టెం కట్టారని కాంగ్రెస్ హయంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాద్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలి అప్పులు చేశారని, కాళేశ్వరం ప్రాజేక్టుతో నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ పట్టణంలోని మూలవాగులో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడు నీలి రంగు చొక్కా ధరించి ఉన్నాడని, మృతదేహానికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వేములవాడ పోలీస్ స్టేషన్‌లో కలవాలని సిఐ కరుణాకర్ తెలిపారు.

## పొంగులేటిని కలిసిన పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :**
టీపీసీసీ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పినపాక అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లు కలిసినట్లు సోమవారం తెలిపారు. పినపాకలో పాయం ఘన విజయం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాయం గెలుపుతో కార్యకర్తలు సంబరాలు

**సహకరించిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం**



**పినపాక, డిసెంబర్ 04, ప్రభాతవార్త**
రాష్ట్రంలో నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు ప్రతి ఒక్కరికి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసెల రామనాథం అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గడిచిన పదేళ్ల అధికార పార్టీ చేసిన అణిచివేతలు, దాడులు, కేసులకు అదరకుండా, బెదరకుండా కాంగ్రెస్ తరుపున చేసిన పోరాటంలో కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్ పక్షాన అండగా నిలబడ్డారని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టం, శ్రమ వృథా కాలేనది నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపునకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు.

### పాయం గెలుపుతో కార్యకర్తల సంబరాలు

రాష్ట్రంలో మార్పు కోసం జరిగిన ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించడం చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. పినపాక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి భారీ మెజార్టీ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా బాణాసంచా కాలుస్తూ, వందలసంఖ్యలో యువత, కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు గుణపాఠం నేర్పిన ప్రజలు

**పట్టణాధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త:**
ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించి బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పారని కాంగ్రెస్ పార్టీ పట్టణాశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత రెండు పర్యాయాలు పాలించిన బిఆర్ఎస్ సర్కారుపై ప్రజలు విసుగు చెందారని అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టెం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుందని ప్రజలకు ఆ పథకాలను చేరువయ్యేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంను బారీ మేజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, ఎస్ సిసెల్ జిల్లా ఉపాధ్యాక్షులు కడారి శంకర్,జిల్లా బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, మునిగాల రాజేందర్, తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి కార్మికుల పక్షాన పోరాటం

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :**
సింగరేణి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని యూనియన్లతో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల కొరకు హైద్రాబాద్‌లో డీవైఆర్ఎల్‌సీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు ఆర్ఎల్‌సీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు మేకల ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, సురేందర్, శ్రీనివాస్, యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలి

**ఆదివాసీ సేన నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 4 :**
నూతన ప్రభుత్వంలో ఆదివాసీ ప్రజాప్రతినిధులకు సముచిత స్థానం కల్పించాలని ఆదివాసీ సేన మండల అధ్యక్షులు సోడె రవికుమార్ అన్నారు. ఆయన సోమవారం ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాకలో గెలిచిన పాయం వెంకటేశ్వర్లు, ములుగులో గెలిచిన సీతక్కకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్నారు. నూతన ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఏజెన్సీలో చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో గనిబోయిన ముత్తయ్య, కోడి నాగరాజు, పూనెం నాగరాజు, నాగేశ్వరరావు, బండారి కృష్ణ, శ్రీను, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ముత్తారం, ప్రభాతవార్త.**
కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన ముత్తారం సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, అతని అనుచరులపై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం మైదంబండ పంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల పోశం కాంగ్రెస్ పార్టీ గెలుపును పురస్కరించుకొని గ్రామంలో సంబురాలు జరుపుకుంటుండగా, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, జంగా వెంకట్ రెడ్డి, చీరాల కుమార్, కాపు ప్రతాప్ రెడ్డి, చీరాల శ్రీను, సోలేటి సంతు అక్కడికి వచ్చి అతనిపై దాడి చేశారని పోశం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

### గెలుపును జీర్ణించుకోలేక దాడి...

కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం అమానుషమని మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. సోమవారం సర్వారంలో జరిగిన ఘటనపై ఆయన గాయపడ్డ బాధితునితో కలిసి విలేకరులతో మాట్లాడారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు 5వ సారి గెలుపొందడం జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడం సరికాదని, ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో సోమవారం భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వారికి రెండోసారి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం





*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియనాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఐత కాంప్లెక్స్‌లోని పార్టీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్యకు ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెం.1గా ఉండేలా కేసీఆర్ తీర్చిదిద్దారని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఐనప్పటికీ ప్రజా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యేగా తాను తీసుకొచ్చిన నిధులను సద్వినియోగపరుస్తూ అభివృద్ధి పథంలో ఇల్లెందును ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా ప్రయత్నించానని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇల్లెందు మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.

హామీలను నెరవేర్చని పక్షంలో తెలంగాణ ప్రజానికం పక్షాన నిలబడి వాటి అమలుకు కృషి చేస్తామన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో భారాసను గెలిపించేందుకు పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా నిద్రాహారాలు మాని కృషి చేశారని ఐనప్పటికీ ప్రజల తీర్పుకు కట్టుబడి ఉండాల్సిందేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గిన్నారపు రజిత, తార, నాయకులు గిన్నారపు రవి, గిన్నారపు రాజేశ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

### కంటతడి పెట్టిన కౌన్సిలర్లు..

ఇల్లెందులో హరిప్రియ ఓటమిని జీర్ణించుకోలేని కౌన్సిలర్లు గిన్నారపు రజిత, తార, పలువురు మహిళలు ఎమ్మెల్యే హరిప్రియ వద్దకు వెళ్లి కంటతడి పెట్టారు. ఇల్లెందులో ఖచ్చితంగా గెలుస్తామని భావించినప్పటికీ ఓటమిని చవిచూడటంతో తట్టుకోలేక ఎమ్మెల్యే హరిప్రియ ఎదట వారు తమ భాదను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హరిప్రియ సైతం బాధతప్త హృదయంతో కౌన్సిలర్లను ఓదార్చే ప్రయత్నం చేశారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాడేది ఏఐటీయూసీ మాత్రమే



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణి హక్కుల పరిరక్షణకై పోరాడేది ఏఐటీయూసీ మాత్రమేనని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ అన్నారు. సోమవారం ఈ నెల 27న సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని నాయకులు కార్మికులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్న తరుణంలో కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు నిర్వహిస్తున్న కార్మిక సఘం ఏఐటయూసీ పక్షాన కార్మికులు నిలబడాలని అన్నారు. వందేళ్ల పోరాట చరిత్రగల ఏఐటీయూసీ కార్మికుల హక్కులకై పోరాడుతూ నిత్యం కార్మికుల్లో ఉండే ఏకైక సంఘమని అన్నారు. పదకొండవ వేతన బకాయిలు ఒకే దఫాలో ఇప్పించేందుకు అనేక ధర్నాలు, జీఎం కార్యాలయాల ముట్టడి ద్వారా 23నెలల బకాయిలను ఇప్పించడంలో, ఎన్నికల కోడ్ పేరుతో లాభాల వాటాను తప్పించుకునే ప్రయత్నంలో ప్రభుత్వానికి, యాజమాన్యానికి సమ్మె నోటీసు ద్వారా ఆ సమస్యలను పరిష్కరించామని అన్నారు. అదే విధంగా వితల్‌రావు బోనస్ 85వేలు ఇప్పించామని అన్నారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడి పోరాడే సంఘం కేవలం ఏఐటీయూసీనేని ఎన్నికల్లో సంఘాన్ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచి సహాయకార్యదర్శి గడదాసు నాగేశ్వర్‌రావు, బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, కొరిమి సుందర్, సంజీవచారి, శ్రీనివాస్, గాలిబ్‌సాహెబ్, పైడిరాజు పాల్గొన్నారు.

## మల్లన్న కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు

*మునగాల ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో భాగంగా కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ వెంట అహర్నిశలు గత నెల రోజులుగా మునగాల మండల వ్యాప్తంగా కష్టపడి పని చేసిన వివిధ గ్రామాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగర రమేష్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థి మల్లన్న విజయం కోసం అహర్నిశలు గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంలో, సభలు సమావేశాల్లో నిరంతరం పార్టీ యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని, అయినా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకోవడంతో తమ పార్టీ అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని, డిసెంబర్ 3న ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో తమ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికీ గ్రామస్థాయిలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, ఎల్లప్పుడూ మల్లన్న, స్థానిక పాఈర్ట నాయకత్వం గ్రామ గ్రామాన



ప్రజల వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో మండల వ్యాప్తంగా తమ పార్టీ అన్ని వేళలా సహకరిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.




## కోదాడ ప్రజలు ఇచ్చింది చారిత్రాత్మక తీర్పు

*అనంతగిరి ప్రభాతవార్త:*

కోదాడ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు నిచ్చారని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డికి ప్రతి గ్రామంలో మెజార్టీ అందించి మండలం నుండి 4,679 ఆదికత్యను అందించిన ఓటర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు ఓటు ఆయుధంతో మండల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేయాలని చూశారని చెప్పారు. మండల ప్రజలు చైతన్యమంతమైన ప్రజలు వారి మాటలను పట్టించుకోలేదన్నారు. వారి నిజ స్వరూపాలు ప్రజలకు తెలిసి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను పార్టీలకు అతీతంగా అందించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎంపిపి పుట్టల సునితకృపయ్య

*వేములపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీచేసిన బత్తుల లక్ష్మారెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన వేములపల్లిమండల ప్రజా ప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, ఎంపిపి పుట్టల సునితకృపయ్య ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు ఎన్నికల సమయంలో విచ్చల విడిగా డబ్బు మద్యం పోసి ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా మొక్కవోని ధైర్యంతో ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీ అందించిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు.

## నిత్య దీపారాధనకు నూనె సమర్పణ



*చండూరు,4డిసెంబర్,ప్రభాతవార్త:*

చండూరులోని మార్కండేయ, వెంకటేశ్వరస్వామి ఉభయ దేవాలయంలో నిత్య దీపారాధనకు సంబంధించి ఏడాదికి సరిపోను నూనెను ఏనుగువారి గూడెంకు చెందిన ఏనుగు వెంకట్‌రెడ్డి సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, గుర్రం భిక్షమయ్య, గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్, రాపోలు జగదీశ్వర్, ఏలె శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఆర్ విజయం పట్ల హర్షం: మామిడి సత్యనారాయణయాదవ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) విజయం పట్ల ప్రముఖ వాస్త నిపుణులు మామిడి సత్యనారాయణయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలు చేసి పలువురి మన్ననలు పొందిన బిఎల్అర్ ప్రజల మనిషి అని, అయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. శాసనసభ్యులు గానే కాకుండా సామాజికవేత్తగా తమ సమాజ సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.

# స్టార్ క్యాంపియన్ లేకుండానే స్టార్ అయిన జారె

దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణకు స్టార్ క్యాంపియన్ లేకపోయినా స్టార్ అయిన జారె ఆదినారాయణ. అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జారె ఆదినారాయణ సమీప అధికార పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావుపై భారీ మెజార్టీతో గెలుపొందారు. జారె ఆదినారాయణ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మొదటి సారి ఆనాటి టీఆర్ఎస్ అభ్యర్థిగా అశ్వారావుపేట నియోజకవర్గంలో పోటీ చేశారు. నాడు జారె ఎవరికీ తెలియకపోయినా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు తనను ఆశీర్వదించలేదు. ఆనాటి నుండి టీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తన సేవా కార్యక్రమాలను విస్తృతం చేశారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి టికెట్టు ఆశించినా అధిష్టానం వైఎస్ఆర్ పార్టీ నుండి టీఆర్ఎస్‌లో చేరిన తాటి వెంకటేశ్వర్లు వైపే అధిష్టానం మొగ్గు చూపడంతో టికెట్టు ఆశించిన జారె నిరాశకు గురయ్యారు. అయినా తాను అనుకున్న లక్ష్యం నెరవేరడం కోసం తాటి విజయం కృషి చేశారు. ప్రజల కోసం తానే ఏదైనా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో దృష్టి సారించారు. తాను ఉపాధ్యాయుడిగా ఉన్న రోజుల నుండి రాజకీయాల్లోకి వస్తే ఎక్కువ సేవ చేయగలడనే ఆలోచనతో ఆ దిశగా అడుగులు



వేశారు. తను అధికార పార్టీలోనే కొనసాగుతూ అనారోగ్యం పాలైన పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యం చేయించి ప్రభుత్వం నుండి వారికి లబ్ధి చేకూరేలా కృషి చేశారు. జారె అంటే ప్రజలలో ఒక నమ్మకాన్ని ఏర్పరుచుకున్నారు. ఆనాటి నుండి తను నిత్యం ప్రజలలో గడుపుతూ యువతకు బాగా దగ్గరయ్యారు. తను అనతి కాలంలోనే హలో శుభోదయం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గడపను తట్టారు. అలా ఆయన పార్టీలో నడుస్తూ పొంగులేటి అనుచరుడిగా ఆయన వెంట నడిచారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడిన నాటి నుండి పొంగులేటితోనే జారె పయనించారు. ఇటువంటి పరిస్థితులలో సేవా కార్యక్రమాలకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని అవమానాలు వచ్చినా తట్టుకొని ప్రజల నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నిత్యం ప్రజలతో గడుపుతూ ప్రజలకు ఒక భరోసా కల్పించారు. గిరిజనులే కాకుండా మధ్య తరగతి కుటుంబాల్లో కూడా జారె ఒక బ్రాండ్‌గా మారారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు కాంగ్రెస్‌లో చేరడంతో పొంగులేటికి అనచరుడుగా ఉన్న జారె కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం తాను కూడా పోటీలోన నిలిచారు. కాంగ్రెస్ పార్టీ సర్వేలో జారె పార్టీకి ప్రజల మద్దతు ఉందని తెలియడంతో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయనకు అవకాశం వచ్చింది. గత 10 సంవత్సరాల నుండి నిత్యం ప్రజల్లో ఉంటూ తన అనుచర గణాన్ని సంపాదించుకున్న జారెకు పొంగులేటి, తుమ్మల అభిమానుల వల్ల జారెకు మరింత ప్రజా బలం పెరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గంలో పొంగులేటి, తుమ్మల వర్గీయులు, జారె అనుచరులు కలిసి సమిష్టిగా పనిచేయడంతో అశ్వారావుపేట నియోకవర్గంలో సమీప అభ్యర్థి పై అ త్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఆయన ఈ పదేళ్ల కృషితో పాటు ప్రజల ఆశీర్వాదం ఆయనకు లభించింది. జారె ఎప్పటిలాగే తన సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.





## మండలంలో డిఇఓ పర్యటన- కాంప్లెక్స్ సమావేశాలు తనిఖీ



అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి సోమవారం మండలంలో పర్యటించారు. ఈక్రమంలో అశ్వారావుపేట కాంప్లెక్స్, మామిళ్ళవారిగూడెం కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతుండగా వాటిని తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోధనా మెళుకవలను పెంపొందించుకొని విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం కావాలంటే ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉండాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధన జరగాలని అన్నారు. అనంతరం హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులను సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమృతలూరి నాగరాజశేఖర్, కాంప్లెక్స్ హెచ్ఎం పి హరిత, నోడల్ అధికారి ఎం ప్రసాదరావు, ఆర్పి కట్టా మధు, సిఆర్పిలు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, హనుమంతు, నాగేశ్వరావు, రామారావు, ఐఈఆర్పి రామారావు, మల్లేష్, మహబూబ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన పామాయిల్ ధర టన్ను పామాయిల్ ధర రూ.12,454లు



అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: నవంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.12,454లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే నవంబర్ నెలకు గాను రూ.258లు స్వల్పంగా పెరిగింది. సెప్టెంబర్ నెలకు గాను టన్ను పామయిల్ ధర రూ.12,196లు ఉండగా ప్రస్తుతం స్వల్పంగా పెరిగినట్లు ఆయిల్‌ఫెడ్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవార పూజలు

## కోనేటి బజార్ శివాలయంలో అన్నదానం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: కార్తీమమాస సోమవార పర్వదినాలను



పురస్కరించుకొని పలువురు భక్తులు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక పుణ్య స్నానాలు ఆచరించి



పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, లక్ష్మీగణపతి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. మహిళలు దేవాలయాల వద్దకు చేరుకొని తెల్లవారుజామున మరియు సాయంత్రం కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

# మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం

–మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త: స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం పరిషత్ కార్యాలయంలో తన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధశాఖల అధికారులు తమ శాఖ పరమైన నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి అమరావతి సైదులు, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఏఇలు అదినారాయణ, మౌనిక, విజయలక్ష్మి, ఉమ, మండల వెంటర్నరీ అధికారులు దుర్గారమాదేవి, అనుదీప్, ఎంపిటిసిలు వెలిశెట్టి వీరవేణిరామకృష్ణ, సుజాత, వెంకటేశ్వర్లు, సర్పంచులు నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, సౌజన్య,తక్కెళ్లపల్లిశ్రీనివాస్,వలసాని పద్మఅర్జున్ యాదవ్, పాతకోటి లక్ష్మమ్మ, అల్జెండర్, ఎపిఓ కళావతి పాల్గొన్నారు.









## ఓడినా, గెలిచినా ప్రజల మధ్యనే ఉంటాను

# ఓటమికి నైతిక బాధ్యత నాదే

### కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు

**గెలిచిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు శుభాకాంక్షలు**

వైరా,డిసెంబర్04,(ప్రభాతవార్త): ఓడినా, గెలిచినా ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజలతోనే తిరుగుతానని, ఎవరు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని బిఆర్ఎస్ శ్రేణులతో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. సోమవారం వైరాలో బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మదన్‌లాల్ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతిఒక్కరిని ఆప్యాయతగా పలకరించి అక్కున చేర్చుకొని అధైర్యపడవద్దు, ధైర్యంగా ఉండాలని,ప్రజా సమస్యలపై పోరాడాలని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకరనత పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఏ కష్టమొచ్చినా నేను ఉన్నానని, నాకు తెలియజేయండి అని అన్నారు. శాసనసభ ఎనినకల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ



అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మేదరమెట్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, రెబ్బవరం, తాటిపూడి సర్పంచ్‌లు సాదం రామారావు, బట్టా భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, కోఆప్షన్ సభ్యుడు అప్పం సురేష్, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్‌కుమార్, పెరుగు ప్రసాద్, దొంతెబోయిన గోపి, నూకల వాసు, చక్రవర్తి, దేవరాజు, పారుపల్లి నాగం, ముత్తమాల విజయరాజు, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, మోటపోతుల సురేస్, బోస్, మాదినేని లక్ష్మణ్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మన్నేపల్లి శ్రీనివాసరావు, వేముల రవి, యండ్రాతి గోపాలరావు, మదుపల్లి క్రిష్ణ, నాని, విలాసాగరం నరేష్, గోరింట్ల చందు, నారపోగు కిరణ్, రాజేష్, బత్తుల శ్రీనివాసరావు, ఏలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభిమానంతో ఓట్లు వేశారు...ధన్యవాదాలు

**గెలిచిన రాందాస్‌నాయక్‌కు శుభాకాంక్షలు**

వైరా,డిసెంబర్04,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పార్టీ నిర్ణయం మేరకు దీనికి కట్టుబడి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు అలాగే వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఓటేసిన ఓటర్లకు మహాశయులకు వైరా మండల పార్టీ తరపున అలాగే వైరా పట్టణ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి మాట్లాడుతూ పార్టీ అభిమానాన్ని అర్థం చేసుకొని పనిచేసిన



ప్రతిఒక్కరికి, ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వైరా శాసనసభ్యులుగా గెలుపొందిన రాందాస్‌నాయక్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల పార్టీని అన్నివేళలా అందుబాటులో ఉండి సహకరించిన వైరా ఇంచార్జి చెరుకూరి చలపతి కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ రచ్చబండ కృష్ణయ్య, వైరా పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీప్, సెక్రటరీ పర్స రామకృష్ణ, తెలుగుదేశం యువత అధ్యక్షులు నామ ఆనంద్, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, మండల రైతు సంఘం నాయకులు అమరనేని వేణుగోపాలరావు, వైరా ఎస్సీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు చిట్యాల పుల్లయ్య, అలాగే వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ అభిమానులు, సంఘ నాయకులు, ప్రసాద్, నారాయణ, రమేష్, శ్రీనివాసరావు, సత్యం, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ధాన్యాన్ని సురక్షితమైన ప్రదేశానికి తరలించాలి- టార్పాలిన్ కవర్‌తో ధాన్యాన్ని కప్పి భద్రపరుచుకోవాలి**

### కామేపల్లి ఏవో బి.తారాదేవి

కామేపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): తుఫాను ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి ఏవో బి.తారాదేవి కోరారు.తుఫాను ప్రభావంతో కామేపల్లి మండలంతోపాటు జిల్లాలో రాగల మూడు రోజులు ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపారు.సోమవారం అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మంగళవారం చాలా చోట్ల,బుధవారం అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని అన్నారు.ఈ తుఫాను ప్రభావంతో ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో ( గంటకు 40 - 50 కి.మీ. వేగంతో ) కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో రైతులు విత్తనాలు వేసుకోవటం, మందులు పిచికారీ చేయటం, ఎరువులు వెయ్యటం ,వరి కోత చేపట్టడం వంటి వ్యవసాయ పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవటం శ్రేయస్కరం అన్నారు.వరి కోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రదేశానికి తరలించి, టార్పాలిన్ కవర్‌తో ధాన్యాన్ని కప్పి భద్రపరుచుకోవాలని ఆమె కోరారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి రైతులను అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు బి.మహేష్, బి.జగదీష్, కె.ప్రతిభ,షేక్ మున్నీ,జె.ఉష, బి.చంద్రకళ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు....

## ఓ వ్యక్తి సజీవ దహనం

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 04, (ప్రభాతవార్త): నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంటల్లో దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి చీరాలకు వెళుతున్న బస్సు నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద అగ్ని ప్రమాదానికి గురయ్యింది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో అగ్ని రాజుకుంది. బస్సులోని ప్రయాణికులు గాఢ నిద్రమత్తులో ఉన్నారు. ఈ బస్సుతో మొత్తం 39 మంది ప్రయాణిస్తున్నారు. గాఢ నిద్రలో ఉన్న వ్యక్తి బస్సు దిగలేక సజీవ దహనమయ్యారు. చనిపోయిన వ్యక్తికి సంబంధించి శరీర భాగాలను గుర్తించారు. మిగతా ప్రయాణికులకు చిన్న గాయాలే అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికుల లగేజ్, బంగారం, ఒకరి అమెరికా వీసా కాలిపోయ్యాయి. ఈ బస్సు శ్రీక్రిష్ణా ట్రావెల్స్‌కి చెందినదిగా గుర్తించారు.

# నిఖార్సైన నాయకుడు దేవ్లా నాయక్



కారేపల్లి, డిసెంబర్ 4, (ప్రభాతవార్త): కారేపల్లి మండలం ఉసిరికాయపల్లికి చెందిన అమరజీవి సీపీఎం నాయకులు బానోత్ దేవ్లానాయక్ నిఖార్సైన నాయకులని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్రలు అన్నారు. సోమవారం దేవ్లానాయక్ సంస్మరణ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లిలో నిర్వహించారు. దేవ్లా చిత్రపటానికి నివాళ్లు అర్పించి మాట్లాడుతూ దేవ్లానాయక్ నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా తమ కుటుంబాన్ని కట్టుబడి ఉండేలా తీర్చిదిద్దిన ఆదర్శనేత అని కొనియాడారు. దేవ్లా నాయక్ కుమారుడైన ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ తండ్రి బాటలు పయనిస్తున్నారన్నారు. కమ్యూనిస్టులకు ప్రజాపోరాటాలే ఆయుధమని గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. ప్రజలను చైతన్యం చేయటందావ్వారానే సమాజమార్పు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాధారం సర్పంచ్ అజ్మీర నరేష్, ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్, నాయకులు భూక్యా గోపి, మూడు దస్రు, దాసరి సైదులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు

కారేపల్లి,డిసెంబర్ 4, (ప్రభాతవార్త): వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో సోమవారం రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల దుగ్గినేని శ్రీనివాసరావు బానోతు రామ్మూర్తి నాయక్ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీకి సుమారు 5600 ఓట్లు మెజారిటీ రామదానికి కృషిచేసిన నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో రాందాస్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి, రాందాస్ గెలుపులో భాగమైన తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలనపై విసిగి వేసారి పోయిన ప్రజలు కాంగ్రెస్తోనే మార్పు సాధ్యమని నమ్మి ఎన్నికలలో మెజారిటీ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం తెలంగాణ బంగారు భవిష్యత్తుకు దిక్సూచిగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలోఅధికార పార్టీ నాయకుల ఆరాచకాలను సహించలేని ప్రజలు, అన్ని వర్గాలు ఏకమై రాందాస్ నాయక్ కు అత్యంత భారీ మెజారిటీని అందించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, ఇతర సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజలందరికీ ఇందిరమ్మ పాలనను అందించడం జరుగు తుందన్నారు.

# కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

నడిగూడెం, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): హుజూర్‌నగర్, కోదాడ కాంగ్రెస్ అభ్యర్థులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డిలు భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల నడిగూడెంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. సోనియా గాంధీ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుండు శ్రీనివాస్, కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ ప్రజలు కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించారన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీపై మరింత భాధ్యత పెంచిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు పరిపాలన అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఈ విజయాన్ని సోనియా గాంధికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి, బొళ్ల నర్సిరెడ్డి, యలకా వెంకటరెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో గెలుపొందిన డిఏవి విద్యార్థులు



**సత్తుపల్లి, డిసెంబర్ 4, (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని గంగారంలోని సాయి స్ఫూర్తి డిఏవి స్కూల్ విద్యార్థులు ఈనెల 2వ తేదీన కేటీపీఎస్ పాల్వంచ డీఏవి స్కూల్లో జరిగిన క్లస్టర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీల్లో డిఏవి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 27 పథకాలు సాధించి అగ్రగామిగా నిలిచారు. పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను ప్రధానోపాధ్యాయురాలు తనుకు శేషసాయిశ్రీ సోమవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ సంవత్సరం క్లస్టర్ గేమ్స్ లో పైన తెలిపిన పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన 10 డిఏవి పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా, ఈ పాఠశాల నుండి 95 మంది విద్యార్థులు పాల్గొని కేవలం అథ్లెటిక్స్ లోనే ప్రతమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో 27 పథకాలు సాధించి పాఠశాల పేరు నిలబెట్టారని ఆమె అన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో రెండు ప్రథమ స్థానాలు మరియు 7 ద్వితీయ స్థానాలు సాధించారని అన్నారు. 14 సంవత్సరాల బాలుర విభాగంలో కబడ్డిలో ద్వితీయ స్థానం, చెస్ కాంపిటేషన్ లో కెవిఎన్ ప్రతీత, కె. లక్ష్మీ, తనిష్క, అవినాష్, శ్రావణ్, తేజా, ప్రజ్వల్ ద్వితీయ స్థానాన్ని మరియు 14 సంవత్సరాల బాలికల విభాగంలో ఖో .. ఖో టీమ్ ద్వితీయ స్థానాన్ని, కబడ్డి టీమ్ ద్వితీయ స్థానాన్ని సాధించారని ఆమె అన్నారు. 17 సంవత్సరాల బాలుర విభాగం చెస్ కాంపిటేషన్ లో ఎల్.సుస్మృత్, ఎస్‌కె. ఆర్మన్, శ్రీ హర్ష, గ్రేష్మా, వర్ధన్, విజ్ఞాన్, ప్రథమ బహుమతిని, షెటిల్ టోర్నమెంట్ లో విఘ్నేష్, మౌనీష్ వర్మలు ప్రథమ స్థానాన్ని, 17 సంవత్సరాల బాలికల విభాగంలో ఖో ఖో టీమ్ ద్వితీయ స్థానాన్ని, మరియు కబడ్డి టీమ్ ద్వితీయ స్థానాన్ని, 17 సంవత్సరాల బాలికల విభాగంలో చెస్ కాంపిటేషన్ లో ఎండి. అనీష్, శ్యామిన్, జి కౌశిక, లీల, అలేఖ్య,దేదీప్తీ లు ద్వితీయ స్థానాన్ని మరియు 14 సంవత్సరాల బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో వై.సాయి శ్రీనివాస్ వైష్ణవ్ ద్వితీయ బహుమతిని, డి తాత్విక్ ద్వితీయ బహుమతి, 200 మీటర్ల పరుగు పందెంలో టి. తాత్విక్ తృతీయ బహుమతిని సాధించారని ప్రధానోపాధ్యాయురాలు శేషసాయిశ్రీ తెలిపారు. ......

# సత్తుపల్లి వార్త

## ఘనంగా నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు



**కల్లూరు, డిసెంబర్ 04, (ప్రభాతవార్త)**
మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు, కిసాన్ సెల్‌మండల కాంగ్రెస్ ఇజ్జగాని శ్రీలత, పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వణుకూరు నరసింహారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు గ్లోసు, వెంకట కృష్ణ, గ్రామ కిసాన్ అధ్యక్షులు కోట సత్యం, యలమరెడ్డి వెంకటరామిరెడ్డి, మత్తి శ్రీనివాసరావు, పెనుగొండ సుధాకర్, ఆర్. సైదుబాబు, అనుమోలు జ్యోతి, గాలిబి, సీతమ్మ, ఇందూరి సరోజిని, ఇజ్జగాని రాధ, ముత్యాల సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని గెలుపుపట్ల ఏఐటియుసీ సంబరాలు

**సత్తుపల్లి, డిసెంబర్ 4, (ప్రభాతవార్త):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్ఆర్‌టిపి బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు సమీప బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుపై విజయం సాధించడం పట్ల సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీ మరియు సిహెచ్‌పిలలో ఏఐటియుసీ (సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ఆధ్వర్యంలో సోమవారం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలో ఓటర్లు మెజార్టీ ఓట్లు వేసి గెలిపించినందుకు గాను వారందరికీ ఏఐటియుసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షులు ధార భీమయ్య,బ్రాంచ్ నాయకులు భరణి, సూర్య ప్రకాష్, నర్సింహారావు, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పేరు పేరునా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక, ప్రజల



సమస్యల పట్ల అవగాహన ఉన్నటువంటి నాయకుడు, కూనంనేని సాంబశివరావు సిపిఐ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు సంతోషం వ్యక్తంచేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ నాయకులు కె. వెంకటేశ్వర్లు, కిషోర్, కె. మల్లిఖార్జున, ఎన్. వెంకటేశ్వర్లు, మోతీలాల్, అశోక్, మొగిలి రాంమ్మోహన్‌రావు, వీరభద్రు, కృష్ణ, శ్రీను, రవి, అ జ్మత్, సాంబశివరావు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## చందర్‌రావుని సన్మానించిన ముస్లిం మైనార్టీలు



**కల్లూరు, డిసెంబర్ 04, (ప్రభాతవార్త)**
సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి విజయం, తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని పురస్కరించుకుని కల్లూరు మండల ముస్లిం మైనార్టీ పెద్దలంతా కలిసి నాయకులు పసుమర్తి చందర్‌రావును వారి నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పసుమర్తి మాట్లాడుతూ కల్లూరు టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ 1400 ఓట్ల మెజార్టీ వచ్చిందని, ఈ విజయం మన అందరిది అని, ప్రతి కార్యకర్త ఎటువంటి ప్రలోభాలకి లొంగకుండా, రేయింబవళ్ళు కష్టపడి కాంగ్రెస్ విజయంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ సన్మానం అందరిదీ అని కొనియాడారు. అందరిని కలుపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ సదర్ ఎండి. హనీఫ్, మైనారిట్టి జిల్లా సెక్రటరి షేక్ బాజి, ఎండి. షఫీ, షేక్ ఖాలిద్, ఎండి. మోసిన్, షేక్ యాకుబ్ అలి, షేక్ ఇబ్రహీం, షేక్ ఉస్మాన్, షేక్ కమ్లి, షేక్ బాబు హుస్సేన్, చాంద్‌పాషా, ఆసిఫ్, ఈసుబ్, మక్బూల్, బాజి, సిరాజుద్దీన్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘమయి గెలుపు పట్ల ఐఎన్‌టియుసి హర్షం




**సత్తుపల్లి, డిసెంబర్ 4, (ప్రభాతవార్త):**
సత్తుపల్లి అసెంబ్లీ అ భ్యర్థిగా తెలుగుదేశం, సీపీఐ, వైఎస్ఆర్ టిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. మట్టా రాఘమయి దయానంద్ అత్యధిక ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ ఓసీ -2లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్‌ట యుసి ఆధ్వర్యంలో సోమవారం మిఠాయిలు పంచారు. నియోజకవర్గ ఓటర్లకు మెజార్టీ ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రాఘమయిని గెలిపించినందుకు ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ ఆల్‌భట్, సత్తుపల్లి ఏరియా సెక్రటరీ రావి నాగేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ రామారావు మరియు సమ్మయ్య, బాలకృష్ణ, సురేష్, ఐఎన్‌టియుసి కార్యకర్తలంతా స్వీట్లు పంపిణీ చేశారు.

## మహనీయుల జీవిత చరిత్రలను చదవాలి



**పెనుబల్లి, డిసెంబర్ 04, (ప్రభాతవార్త)**
విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, గ్రంథాలయాలకు వెళ్ళడం, మహనీయుల జీవిత చరిత్రలను చదవటాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని వ్యాస రచయిత యం. రాంప్రదీప్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ముత్తగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గొప్ప వారి జీవిత చరిత్రలు మనకు స్పూర్తినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లాల్లో ధాన్యం.. ఆందోళనలో రైతులు...



**కల్లూరు, డిసెంబర్ 04, (ప్రభాతవార్త)**
మండల పరిధిలోని పుల్లయ్య బంజర, లక్ష్మీపురం, నారాయణపురం, పేరువంచ, కొర్లగూడెం గ్రామాలతో పాటు మరి కొన్ని గ్రామాల్లో రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబోసి ఉండటం, ఇదే సమయంలో తుఫాన్ రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట కల్లాల్లో రైతుల్లో ఆందోళన మొదలైంది. అసలే వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ దిగుబడి రావడంతో కొద్దో గొప్పో వచ్చిందని ఆశతో కల్లాలలో ఆరబోసి ఉండగా ఈలోగా తుఫాన్ రావడంతో రైతుల్లో దిగాలు మొదలైంది. ఎక్కువ పెట్టుబడి తక్కువ దిగుబడి రావడంతో ఆపై మళ్ళీ తుఫాన్ రావడంతో రైతులు దిగాలు పడుతున్నారు.

## కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతాభివందనాలు

**త్రిపురారం,4డిసెంబర్,(ప్రభాతవార్త):**
నాగార్జున సాగర్ శాసన సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులందరికీ మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలో పార్టీ అభ్యర్థి విజయం కొరకు పార్టీ పనిచేసిన కార్యకర్తలు,నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేసి 8వేలకు పైగా మెజార్టీని



సాధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.నాగార్జున సాగర్ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన కుందూరు జయవీర్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని పటిష్టపరచడంతో పాటు,నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములం అవుదామన్నారు.ఈ కార్యక్రమంలో అవిరెండ్ల మట్టయ్య, అంబటి రాము, అనుముల వెంకట్‌రెడ్డి, కసిరెడ్డి నరేష్, ఆలంపల్లి జానయ్య, అనంతరెడ్డి, నర్సిరెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ,సోమయ్య,అమరేందర్‌రెడ్డిపాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

*చిట్యాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*



సాధారణ ఎన్నికల్లో మున్సిపాలిటీలోని 10వ వార్డు 100 బూత్‌లో భారీ మెజార్టీ వచ్చినందుకు నకిరేకల్ శాసన సభ్యునిగా వేముల వీరేశం గెలిచిన సందర్భంగా మున్సిపాలిటీ ముత్యాలమ్మగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు చేసి, 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు ఒప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు పోకల దేవదాసు, పార్టీపట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్,ఏళ్ళ మల్లేష్, కొసనం అశోక్, బొబ్బలి రాంరెడ్డి, దాసరి వెంకన్న, గుంటోజు శ్రీనివాస్‌చారి, గుంట శ్రీను, తాడూరు చంద్రం, జిట్ట రవి, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని నాలుగో వార్డుకు చెందిన చిరగోని బక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబసభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై బక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, నాయకులు అంతటి రాజు, కాటం సత్తయ్య, పబ్బు గిరిప్రసాద్, మేడబోయిన సత్తయ్య, ఆకుల నగేష్, అరూరి నర్సింహ, చిరగోని గణేష్, దొండ యాదయ్య, చిరగోని నర్సింహ, కూరాకుల సురేష్, గోలి నరేష్, శివ, వివేక్, బైకానిస్వామి, తదితరులు ఉన్నారు.

## పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన

*మాడ్గులపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



పురుగు మందుల వాడకంపై రైతులు పూర్తి అవగాహన కల్గి ఉండాలని కోర్టేవ కంపెనీ మార్కెటింగ్ ఇగనేషన్ ఎగ్జిక్యూటివ్ యం.కరున్‌కుమార్ అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామంలో కోర్టేవ అగ్రిసైన్స్ కంపెనీ స్టీవర్షిప్ డే సందర్భంగా పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టేవ కంపెనీ మార్కెటింగ్ ఇగనేషన్ ఎగ్జిక్యూటివ్ యం.కరున్‌కుమార్ మాట్లాడుతూ పురుగు మందులను వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు రక్షణ కిట్ ధరించే విధానం, పురుగు మందులను సరి అయిన మోతాదులో వాడటం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తంగేళ్ల సీతారాంరెడ్డి, పోతురాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు లక్ష్య విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 4:*



రాష్ట్ర స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కె.అనురాగ్‌రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. నవంబర్ 18వ తేదీన సూర్యాపేటలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థిని ఎంపికైనట్లు ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాఉలు అనుముల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులుపిల్లి రవి , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఆలయాల్లో అభిషేకాలు

*నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల ఆలయాల్లో అభిషేకాలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం, శ్రీరంగాపురం గ్రామాల్లోని ఆలయాల్లో పరమేశ్వరుడు, నాగేంద్రస్వామికి అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో చేపట్టిన అభిషేకాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీపాలు వెలిగించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. అదే విధంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపిస్తాం

*నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని జడ్పీటీసి, సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున 100 రోజుల్లో ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలు అమలు చేయడం ఖాయమన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టినందున వారి ఆశలను వమ్ము చేయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణను మరింత అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆరు గ్యారెంటీలను గడప గడపకు అందేలా చూస్తామన్నారు. హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, కోదాడలో నలమాద పద్మావతిరెడ్డిని గెలిపించిన ప్రజలకు, సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



మునిసిపాలిటి పరిధిలోని 3వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించవలసిందిగా కాంట్రాక్టర్‌ను, సరైన పర్యవేక్షన చేయవలసిందిగా మునిసిపల్ సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోయిన పనులను వేగవంతం చేసి పట్టణంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సామినేని నరేష్, మునిసిపల్ ఏఈ అంజలి, వర్క్ ఇన్‌స్పెక్టర్ తనీష్, కాంట్రాక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.




## మండల రైతుబంధు కోఆర్డినేటర్ పదవికి శాఖమూరి రాజీనామా

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండల రైతుబంధు కోఆర్డినేటర్ శాఖమూరి సతీష్ తన కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేసారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మండల రైతుబంధు కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులకు ఆయన తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇంతకాలం తనకు సహకరించిన రైతాంగానికి, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు.

## కాంగ్రెస్, సిపిఐ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ మద్దతుతో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల సోమవారం సదాశివపురం గ్రామం నందు కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ వీధులలో వారు నినాధాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జిందాబాద్, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాధాలు చేసారు. అనంతరం వారు స్వీట్లు పంపిణీ చేసారు. బాణాసంచా కాల్చి రంగులు జల్లుకుంటూ ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల కాంగ్రెస్ నాయకులు చెరువు స్వర్ణ, రుషికేష్, దుంపల సుధాకర్, దుంపల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ఆనందరావు, శ్రీను, మట్టయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్ధులను గెలిపించడంలో టిడిపిదే ముఖ్యపాత్ర

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*



నవంబర్ 30 న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కారణం టిడిపి ఓట్లు ముఖ్యం అని పాలేరు నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు కొండబాల కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తా మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడానికి ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తలు సానుభూతిపరుల ఓట్లు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి వేశారని అన్నారు. ఇదే విధంగా ఆంధ్రాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నిహితులు నాయకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన రాజ్యవేలుతున్న తరుణంలో తెలంగాణ ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. అని ఆయన అన్నారు. ఇదేవిధంగా ఆంధ్రలో రాజ్యం వెళుతున్న జగన్ ప్రభుత్వాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గద్దె దించాలని లో కోరారు.

# ఈ ఇళ్ళే కొంప ముంచాయి

**బంగారు తెలంగాణాలో రేషన్ కార్డు కరవు**

**సెంట్రల్ లైటింగ్ అస్తవ్యస్తం**

**పంచాయతీ భవన నిర్మాణాల్లో అక్రమాలు**

**ఒకరిద్దరు లీడర్ల దాష్టీకంతో బిఆర్ఎస్ బలి**

**సిద్దిపేట రిఫైనరీ ఓటమికి మరో కారణం**



రామన్నగూడెం గ్రామ పంచాయతీ నిర్మాణంలో పెద్దరాళ్లు



మామిళ్లవారిగూడెం వద్ద ఏడేళ్లుగా పునాదుల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

గ్రామంలో గరిష్ఠంగా రెండు నుంచి మూడు వందలమంది పేదలు కనీస గూడులేకుండా బతుకుతుంటే., అక్కడ డబుల్‌బెడ్ రూం ఇళ్ళంటూ ఓ 20 కట్టి, చేతులు దులిపేసుకున్నారు. లాటరీలోనూ ఆశ్రితపక్షపాతం. మిగిలిన వారంతా ఒకరకంగా నేటికీ తలదాచుకునేందుకు కాసింత చోటులేక అల్లాడుతున్నారు. నానా అగచాట్లు పడి తెచ్చుకున్న బంగారు తెలంగాణాలో ఆ అభాగ్యుల దురదృష్టమిది. అక్కడితో ఆగిందా కట్టిన ఆ కొద్దిపాటి ఇళ్ళు అవినీతి పునాదులతో ఐదేళ్ళ వయసు నిండకముందే శిథిలాలుగా మారాయి. మామిళ్ళవారిగూడెం వద్ద నేటికీ పునాదుల్లోనే ఉన్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన స్థానంలో వాటి దుస్థితిని చూసితీరాలి. తొలినాళ్ళలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ "గొడ్డుంటది గోదుంటది., అవన్నీ ఏడ పండబెట్టాలే" అన్నారు కదా. నిజం ఇప్పుడు వాటిల్లో చాలాచోట్ల మేకల్ని గొర్రెల్ని కట్టేస్తున్నారు. ప్రధానంగా ఈ ఇళ్ళే అధికార పార్టీ కొంప ముంచాయనే వాదనలున్నాయి. ఇప్పటికి ఒక్కపేదకు రేషన్ కార్డు ఇవ్వలేదు. పెన్షన్ల విషయంలో ప్రతీ నెలా సక్రమంగా ఇవ్వకుండా ఏడాది మొత్తంమీదా ఒక నెల నొక్కేస్తున్నారనే అపప్రద మూటగట్టుకున్నారు. విద్యార్థులు-నిరుద్యోగుల సంగతి చెప్పక్కర్లేదు. సర్కార్ అసలు వాళ్ళవైపే చూడలేదు. ఆ వర్గమంతా ఒకరకంగా పగబట్టి పనిగట్టుకుని కాంగ్రెస్‌కి అండగా నిలబడింది. ప్రజల అవసరాలేంటో అసలు వాళ్ళు ఏం ఆలోచిస్తున్నారో కూడా పాలకులు గమనించకుండా., రైతుబంధు మన సామ్రాజ్యాన్ని నిలబెట్టేస్తుందని భ్రమల్లో బతికారు. ప్రతిఫలం అనుభవించారు. జనం వెనుక లీడర్లు నడవాలి తప్ప, లీడర్ల తోక పట్టుకుని జనం కదలరనే మౌలిక సూత్రాన్ని విస్మరించారు బిఆర్ఎస్ వాళ్ళు. అందుకు అశ్వారావుపేట పట్టణమే ఒక ఉదాహరణ. ఓ సామాజిక వర్గానికి తానొక దైవాంశసంభూతుడిలా భ్రమిస్తూ, తనకు "కడుపునొప్పి వస్తే తనవాళ్ళంతా టాబ్లెట్లు వేసుకుంటారనే రీతిలో" వ్యవహరించి, ఒక సీనియర్ లీడర్ని కార్నర్‌చేసి, అతని వల్లే ఓట్లు పోతాయంటూ ప్రచారం చేసి బొక్కబోర్లా పడ్డారు. అసలు ఇతని మనుషులే ఇతనికి చీకట్లో వెన్నుపోటు పొడిచారనే వార్తలు గుప్పుమంటున్నాయి. పట్టణంలో 2480 ఓట్ల ఆధిత్యకత కాంగ్రెస్‌కి రావడాన్ని మనం గమనించాలి. తన వాళ్ళ పునాదులమీద అధికార సౌధాలు కట్టుకుందామనే ఆశ ఆవిరైపోయింది. ఇక ప్రజాహిత పనుల విషయంలో అంతా అక్రమాలే. అవేంటో స్థూలంగా చూద్దాం.


**సెంట్రల్ లైటింగ్ పనులతో పేట అస్తవ్యస్తం :**

అశ్వారావుపేట పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనుల పేరుతో గత నాల్గు నెల్లుగా సాగుతున్న డ్రామాలు విచిత్రంగా ఉన్నాయి. ప్రధాన వీధుల్లో రోడ్డు తవ్వేసి వదిలేశారు. ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. ఖమ్మం-రాజమండ్రి దారిలో డివైడర్ కి వాడిన రాళ్ళు పనికిరానివంటూ స్వయానా ఆర్అండ్‌బి వాళ్ళే అడ్డుకున్నారు. ఐతే ఈమధ్యన కెటిఆర్ ఎన్నికల ప్రచారానికి అశ్వారావుపేట వచ్చినప్పుడు ఆయన కంట పడేందుకు మళ్ళీ తూతూమంత్రంగా పనులు చేసినట్లు నటించారు. సార్ వెళ్ళగానే ఆపేశారు. ఇది అశ్వారావుపేట పట్టణ వాసులు చేసుకున్న పాపం. అంతా నటన నటన. డ్రైనేజ్ విషయంలో కొందరు వ్యాపారుల జోక్యంతో దీనికి గ్రహణం పట్టింది. ఆ అస్తవ్యస్త నిర్మాణాలు కూడా బిఆర్ఎస్‌కి గుణపాఠం చెప్పాయి. పట్టణంలో కాంగ్రెస్‌కి 2480 ఓట్ల ఆధిక్యం అందించాయి. గ్రామపంచాయతీ భవన నిర్మాణాల్లో కాంట్రాక్టర్ మొదలుకుని అంతా వాటాలు పంచేసుకున్నారు. వాటి నాణ్యత ఘోరంగా ఉన్నది. వీటిని గ్రామాల వారీగా మళ్ళీ విడివిడిగా వివరించడం జరుగుతుంది. నారాయణపురం చెక్‌డ్యాం దాని టెండర్ వ్యవహారం వివాదాస్పదమైంది. బోరు బావుల నిర్మాణం దాని కాంట్రాక్టులు అంతా బయటకు రాబోతున్నది. గుండేటివాగు కి మిషన్‌కాకతీయ లో పెట్టిన రూ.1.40 కోట్లతో నామమాత్రపు పనుల నిర్వహణ జరుగగా, ఇప్పుడు మళ్ళీ పెద్దఎత్తున నిధులు మంజూరు చేశారు. వీటిపై లోతుగా అధ్యయనం జరుగనున్నది. ఇలాంటి అక్రమాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం వీటి బిల్లుల మంజూరీలో తొందరపడరాదని ఆయా ప్రభుత్వ శాఖల ఇంజనీర్లకు తాఖీదులు ఇవ్వబోతున్నది. ప్రతీ దాన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఆ కాంట్రాక్టర్ల అర్హతల ఆధారంగానే ఓ ముగింపు తేవాలని ఇప్పటికే రాజధాని స్థాయిలో సమీక్ష జరిగినట్లు సమాచారం.

**సిద్దిపేట రిఫైనరి అధికార పార్టీకి మరో ఆటంకం :**

అశ్వారావుపేట దమ్మపేట పరిసర ప్రాంత రైతుల కష్టార్జితపు సొమ్ముతో ఎక్కడో సిద్దిపేటలో పామాయిల్ రిఫైనరి పెట్టరాదని, దాన్ని అశ్వారావుపేటలోనే ఏర్పాటుచేసేలా చూస్తామంటూ తాజా ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ చేసిన ఎన్నికల హామీతో పామాయిల్ రైతాంగమంతా ఈ కోణంలో ఆలోచించి భారీగా కాంగ్రెస్‌కి ఓట్లు వేసినట్ల తేలిపోయింది. అశ్వారావుపేట మండలంలో 7907., దమ్మపేట మండలంలో అత్యధికంగా 11,357 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ కి దక్కింది. ఈ ప్రాంతంలోనే పామాయిల్ రైతాంగం అధికమనే విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. అంతే కాకుండా ఆయిల్‌ఫెడ్‌లోని ఓ బాధ్యతగల నాయకుడు ఇక్కడి వారిని "సెటిలర్లంటూ" చులకన చేసిన అంశంకూడా అధికార పార్టీని దెబ్బతీసినట్లు రైతులనేకమంది వాపోతున్నారు. ప్రభుత్వం మారినందున తక్షణం నామినేటెడ్ పోస్టులకు రాజీనామా చేయాలంటూ త్వరలో వీళ్ళంతా పెద్దఎత్తున వాట్సాప్ మెసేజెస్ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నారు. ఓ రెండు రోజులు చూసి రాజీనామా చేయకపోతే అప్పుడు మొదలెడదామంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఓ ఉన్నతాధికారి తన పదవీకాలం ముగిసిన దానిమీద కూడా తీవ్రచర్చ సాగుతున్నది. తిరిగి కాంగ్రెస్ పంచన చేరితే ఏం చేయాలనేదానిమీద కూడా చర్చలు నడుస్తున్నాయి. ఇలాంటి అక్రమాలపై ప్రభాతవార్త లోతయిన అధ్యయనాలను అందిస్తుంది.

# ఎట్టకేలకు మోగిన సింగరేణి ఎన్నికల సైరన్



**- ఆరు సంవత్సరాల తరువాత జరుగుతున్న ఏడవ ఎన్నిక**

**- ఓటర్ల సంఖ్య 39,748, ఈ నెల 27న ఎన్నికలు**

**- ప్రచారానికి సై అంటున్న కార్మిక సంఘాల నేతలు**



**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ సంస్థలో ఆరు సంవత్సరాల తరువాత కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరపాలని యాజమాన్యం, కార్మిక సంఘాలు, కేంద్ర కార్మిక శాఖ అధికారులు ఏకాభిప్రాయానికి వచ్చారు. 2017 అక్టోబర్ నెలలో జరిగిన ఎన్నికలలో స్పష్టమైన కాలపరిమితి లేని కారణంగా ఏడవ సారి జరగాల్సిన ఎన్నికలకు అనేక అవంతరాలు జరిగాయి. గెలిచిన కార్మిక సంఘం రెండు సంవత్సరాల కాలపరిమితి అనిఅ టు యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికార వర్గాలు వాధిస్తున్నారు. అప్పటి వరకు ఉన్న మాదిరిగా నాలుగు సంవత్సరాలపాటు కొనసాగాలని, ఎన్నికలలో గెలుపొందిన టిబిజికెఎస్ నాయకులు పట్టుబట్టారు. ఆ తరువాత కరోనా లాంటి మహమ్మారి వ్యాధులు రావడం వలన కాలపరిమితి కూడా పెరిగింది. ఆ తరు వాత కొన్ని జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్రంలో హైకోర్టును ఆశ్రయించారు. తదనంతరం కోర్టు సూచనల మేరకు షెడ్యూల్డ్ ప్రకటించారు. ఆ తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం సింగరేణి ఎఇన్నకలను షెడ్యూల్డ్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సి కార్యాలయంలో ఇది వరకు నామినేషన్లలో పాల్గొన్న సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. సింగరేణిలో అయిదు జాతీయ కార్మిక సంఘాలతోపాటు టిబిజికెఎస్, విప్లవ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. కార్మిక శాఖ అధికారులు పాల్గొని ఓటర్ల జాబితాను కార్మిక సంఘాల ప్రతినిధులకు ఇచ్చారు. డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని అందరూ నిర్ణయం తీసుకున్నారు. ఇక సింగరేణి బొగ్గు గనులపై ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.